ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 02, నవంబర్ 2023, పేజీలు : 16








70 రూపాయల గడియారాలకు మా బతుకులు అమ్ముకోవాలా

పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సీఎం కేసీఆర్ ఫైర్

డబ్బు రాజకీయాలను ఖమ్మం జిల్లా ప్రజలు హర్షించరు

ఏడాదిన్నరలో సీతారామ ప్రాజెక్టు పూర్తి

70వేల మెజారిటీతో వెంకట వీరయ్య గెలుపు ఖాయం

ఆరు నూరైనా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

కల్లూరు ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

## గేటు తాకనియ్యను..

# అంటావా

## అంత అహంకారమా?

### గడియారాలు.. డబ్బులు పంచడం రాజకీయమా



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనివ్వనన్న వారికి సత్తుపల్లి ప్రజలు తమ సత్తా చూపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. నాలుగు డబ్బులు వెనుకేసుకొని అహంకారంతో విర్రవీగుతున్న ఓ నాయకుడు లేవనియ్యను.. పండనియ్యను అని పిచ్చి కూతలు కూస్తున్నాడని కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉద్దేశించిసీఎం ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రిగా ఉన్న తానే ఏనాడూ ఇంత అహంకారంగా మాట్లాడలేదని పైసల సంచులతో ఇంత అహంకారంగా వ్యవహరిస్తున్న వారిని ఖమ్మం జిల్లా ప్రజలు క్షమిస్తారా అని ఆయన ప్రశ్నించారు. బుధవారం కల్లూరు వేదికగా జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న కేసీఆర్ పొంగులేటి టార్గెట్‌గా మండిపడ్డారు. 60, 70 రూపాయల గడియారాలకు మా బతుకులు నీకు అమ్ముకోవాలా అంటూ నిలదీశారు.

సత్తుపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త:

2వ పేజీలో...



### సీతారామ ప్రాజెక్టు పూర్తైతే కోటి టన్నుల వరిధాన్యం ఉత్పత్తి

వచ్చే మార్చి నుంచి రేషన్‌కార్డు దారులకు రూ.5లక్షల బీమా

విద్య, వైద్యంలో రాష్ట్రం దేశానికే ఆదర్శం

కొమరారం, బోడు మండలాల ఏర్పాటుకు హామీ

హరిప్రియ నాబిడ్డ లాంటిది ఆశీర్వదించి గెలిపించండి







16వ పేజీలో...

### నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగివుండాలి

ఖమ్మం,నవంబర్ 1, ప్రభాతవార్త : సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో చేపట్టే నామినేషన్ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో నామినేషన్ దాఖలు ప్రక్రియ పై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



16వ పేజీలో...

### భద్రాద్రిలో అయోధ్య రామయ్య పాదుకలకు ప్రత్యేక పూజలు

-ఘనంగా పాదయాత్ర ప్రారంభం

# గేటు తాకనియ్యను.. అంటావా



**సత్తుపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త:**
ఈనెల 30వ తేదీన జరగనున్న శాసన సభ ఎన్నికల్లో సత్తుపల్లి నియోకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు ఖాయంగా ఈ ప్రజా ఆశీర్వాద సభకు వెల్లువలా వచ్చిన జనసందోహం ద్వారా గెలిచిట్లే తెలుస్తుందని బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశా భావం వ్యక్తం చేశారు. ఈనెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవ్వడూ ఆపలేడని మూడవ సారి రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం తధ్యమని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై పై విధంగా అన్నారు. ఈ సభకు తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన వహించగా, కేసీఆర్ హాజరై మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులని, ఏ వ్యక్తులు అయితే ప్రజల కోసం పనిచేస్తారో వారి పట్ల ఆలోచించి ఈ ఎన్నికల్లో తీర్పునివ్వనున్నారని ఆయన అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనటువంటి ప్రజా సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఈ పదేళ్ల కాలంలో అమలు చేసి దేశంలోనే రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తయారు చేశామని ఆయన అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు పార్టీల మధ్య పోటీ తప్ప, వ్యక్తుల మధ్య కాదని, జిల్లాలో ఇద్దరు డబ్బు, అహంకారంతో విర్రవీగుతున్నారని, ఒకడు అసెంబ్లీ గేటు తొక్కనీయనని, గడియారాలు, డబ్బు, మందు పంపిణీ చేసి అహంకారంతో మాట్లాడుతున్నారని, ఈ ప్రజలు దుమ్ములేపి చూపిస్తే వారి అహంకారం గాలిలో కలిసిపోతుందని కేసీఆర్ ఎ ద్దేవా చేశారు. స్వతంత్రం సిద్దించిన దగ్గరి నుండి దళితులు అభివృద్ధి చెందకుండా ఉన్నారని, దళితులను బాగు చేయాలనే ఉద్దేశంతో తొలిసారి సిద్దిపేటలో దళిత చైతన్య జ్యోతిగా ప్రవేశ పెట్టానని, క్రమేపి ఇది హూజూరా బాద్‌లో దళిత బంధు పథకంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు సత్తుపల్లిలో దళిత బంధు అమలు చేస్తామని జీవో కూడా విడుదల చేశామని, ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా నిలుపుదల చేశామని, ఎన్నికల అనంతరం ఇక్కడ నూటికి నూరు శాతం ఈ పథకం అమలు చేస్తామని కేసీఆర్ అన్నారు. దళిత బంధును ఎన్నికల కోసం అమలు చేస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని, దళిత బంధును పుట్టించిన మొనగాడు దేశంలో ఎవ్వడున్నాడని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎ న్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రధాని మోడీ ఎల్ఐసి, సింగరేణి, విద్యుత్ తదితర సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, దీనిలో భాగంగా రైతుల మోటర్లకు మీటర్లు పెట్టాల ని ప్రధాని మోడీ చెప్పడంతో తాను ఈ మీటర్లు పెడితే రైతులకు నష్టం కలుగుతుందని రైతులకు ఇబ్బందుల కలకుండా తానే రూ. 25 వేల కోట్లు కేంద్రానికి చెల్లిస్తున్నానని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్‌పార్టీని గెలిపిస్తే దళారుల రాజ్యం వస్తుందని, దళిత బంధు, రైతు బంధు, కరెంటు బంధు, దరణి కూడా రద్దు చేస్తారని దళారుల రాజ్యం కావాలా, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం కావాలా ప్రజలు ఆలోచించాలని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రజలను కోరారు.

**బండికి పిలిచి ఎంపి ఇచ్చా :**
ప్రముఖపారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత, సైంటిస్టు అయిన బండి పార్థసారథిరెడ్డిని తాను ప్రతేక్యంగా పిలిచి ఈ ప్రాంతానికి అవసరమని రాజ్య సభ ఇవ్వడం జరిగిందని సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోని వేంసూరు మండల వాస్తవ్యులైన పార్థసారథిరెడ్డి ఈ ప్రాంతంలో జూనియర్ కళాశాల మరియు గ్రంథాలయం, పాఠశాలలు సొంత డబ్బులతో నిర్మించారని ఇలాంటి మహనీయులు ఈ ప్రాంతానికి అవసరమని తాను ఎంపి పధవిని కట్టబెట్టానని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వర ప్రధాయిని అయిన సీతారామ ప్రాజెక్టు 70 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టు పూర్త అయ్యి ఏడాదికి మూడు పంటలు పండించుకుంటారని సీఎం కేసీఆర్ చెప్పారు.

**రూ. 1000 కోట్లతో నియ్జోకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే సండ్ర :**
సత్తుపల్లి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి సహాయ, సహకారాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, నియోజకవర్గంలో మట్టి రోడ్డు అంటూ లేకుండా అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, బీటి రోడ్లు వేశానని సండ్ర అన్నారు. తాను 15 సంవత్సరాలుగా మీ మధ్యనే కుటుంబ సభ్యుడిగా, సామాన్యుడిగా ఉంటూ మీ అభివృద్ధికి పాటు పడుతూ వస్తున్నానని తనను నాల్గవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంతి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ అసెంబ్లీ మధుసుధనచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేస్, కల్లూరు జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపిపి పి. రఘు మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, నియోజవకర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఎంపిపీలు, జెడ్పిటీసీలు, ప్రెసిడెంట్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు ప ఎద్ద ఎత్తున సభకు హాజరైనారు.

---

# సీతారామ ప్రాజెక్టు పూర్తైతే కోటి టన్నుల వరిధాన్యం ఉత్పత్తి

**-గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని చేసిచూపించాం**
**-ఇల్లెందు ఏజెన్సీప్రాంతంలో 48వేల ఎకరాలకు పోడు పట్టాలిచ్చాం**
**-2వేల కోట్ల నిధులతో తాండాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులు**
**-ఇల్లెందు పట్టణ సుందరీకరణకు రూ.400కోట్లు కేటాయింపు**
**-సీతారామ ప్రాజెక్టు పూర్తైతే కోటి టన్నుల వరిధాన్యం ఉత్పత్తి**
**-రేషన్‌కార్డు దారులకు రూ.5లక్షల బీమా వచ్చే మార్చి నుంచి**
**-విద్య, వైద్యంలో రాష్ట్రం దేశానికే ఆదర్శం**
**-కొమరారం, బోడు మండలాల ఏర్పాటుకు హామీ**
**-హరిప్రియ నాబిడ్డ లాంటిది ఆశీర్వదించి గెలిపించండి**



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పోరాటాల పురిటిగడ్డ.. ఈ ప్రాంత ప్రజలు ఎంతో చైతన్యంతో ఉంటారు.. గత పాలకులు చేతకాని తనంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనకబడింది..ఏజెన్సీ ప్రాంతం కావడంతో పోడుభూములను సాగుచేసుకుంటూ జీవనం కొసాగించారు.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ వచ్చాక భారాస ప్రభుత్వ హయాంలో గడిచిన పదేళ్లలో రూ.వేలాది కోట్లతో తాండాలు, గ్రామాల రూపరేఖలను మార్చడమే కాకుండా పోడు పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్న 15,107 కుటుంబాలకు చెందిన 48,300 ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత భారాస ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లెందు మండలం మోదుగులగూడెంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజాశక్తి ఎంతో విలువైనదని ఓటు వజ్రాయుధం లాంటిదని ఆగమై మనల్ని ఆగం పట్టించేవాళ్లకు ఓటేసి మోసపోవద్దని అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యంలో ఇంకా రాజకీయ పరిణతి రావాలని డబ్బుకు, మద్యంకు కల్లబొల్లి మాటలకులోబడి ఓటు వేయొద్దని మీ కళ్ల ముందు జరుగుతున్న పాలనను చూసి అందుతున్న సంక్షేమ ఫలాల గురించి ఆలోచించి ఓటెయ్యాలని అన్నారు. ఎన్నికలలో మీరు వేసే ఓటుతో నాయకులు గెలవరని ప్రజలే గెలుస్తారని అన్నారు. రాష్ట్రంలో 50సంవత్సరాలు కాంగ్రెస్, 17సంవత్సరాలు తెదేపా 10సంవత్సరాలు భారాస అధికారంలో ఉన్నాయని ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనేది ప్రజలు గ్రహించాలన్నారు. ఎన్నికల సమయంలో విడుదల చేసే మ్యానిఫెస్టోల్లో గత ప్రభుత్వాలు ఒక్కటి కూడా అమలు చేయలేదని భారాస ప్రభుత్వం మ్యానిఫేస్టోలో 10 చెబితే 100 అమలు చేశామన్నారు. రైతులు, వ్యవసాయ స్థిరీకరణకోసం రైతుబంధు, రైతుబీమా, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించిన ఏకైక ప్రభుత్వం భారాస ప్రభుత్వమన్నారు. గత పాలకుల హయాంలో రుణాలను చెల్లించకుంటే ఇంటి ధర్వాజలను తొలగించి తీసుకెళ్లిన పరిస్థితుల నుంచి నేడు రైతు ఆర్థికంగా సామాజికంగా బలపడేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎంతో మేథోమదనం చేసి ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి రైతుల భూములకు భరోసా కల్పించామన్నారు. గతంలో వ్యవసాయం చేసుకునే రైతుకు ఆడిపిల్లనిచ్చి పెళ్లిచేసేందుకు ఎవ్వరూ ముందుకొచ్చేవాళ్లు కాదని నేడు ఆ పరిస్థితి లేదని అందుకు పెరిగిన వ్యవసాయం, భూమల ధరలేనన్నారు. నేటి వరకు లక్ష కుటుంబాలకు రైతు భీమా చేరిందని ఇదే తరహాలో తెల్లరేషన్ కార్డుదారులకు సైతం భారాస ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.5లక్షల భీమా పథకాన్ని తీసుకొస్తామన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు త్వరలోనేపూర్తవుతాయని ప్రస్తుతం రాష్ట్రంలో 3కోట్ల టన్నుల వరి పండుతుందని సీతారామ ప్రాజెక్టు పూర్తైతే 4కోట్ల టన్నులకు పెరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో 3గంటల కరెంట్ సరిపోతుందని 24గంటల ఉచిత కరెంట్ అవసరం లేదని పేర్కొంటుందని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి ట్యాక్సుల ద్వారా వచ్చే ఆయాదాన్ని రైతు బందు రూపంలో రైతులకిచ్చి దుబారా చేస్తుందని రైతు బందును ఆపేయాలని పేర్కొంటుందని పేర్కొన్నారు. ఈ జిల్లాలోని కొంత మంది సన్యాసులు భారాస అభ్యర్థులను ఒక్కరిని కూడా అసెంబ్లీ వాకిలి తొక్కనివ్వమని శపథాలు చేస్తున్నారని వారికి ఓట్ల రూపంలో మీరే తగిణగుణపాఠం చెప్పాలని అన్నారు. భారాస అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలెండర్‌ను, ఎకరాకు రూ.16వేల రైతుబంధు, రూ.5వేల ఫించన్‌ను అందిస్తామన్నారు. రాష్ట్రంలోని 90లక్షల రేషన్‌కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంపద పెరిగితే ఆ సంపదను ప్రజలకు పంచే ఆలోచనలో మాత్రమే కేసీఆర్ ఉంటాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్య, వైద్య రంగంలో గడిచిన పదేళ్లలో ఎంతో ప్రగతిని సాధించామన్నారు. తెలంగాణ విద్యార్థులు రాష్ట్ర, దేశస్థాయి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులను సాధిస్తున్నారు. సర్కారు దవాఖాణాల్లో ప్రసవాల సంఖ్య ఘననీయంగా పెరిగిందని అన్నారు. హరిప్రియ ఈ ప్రాంత అభివృద్ధి కోసం నాతో కొట్లాడి నిధులు తెచ్చిమరీ విజయం సాధించిందని అన్నారు. విద్యావంతురాలైన హరిప్రియ నా బిడ్డలాంటిదని మీరందరూ ఆశీర్వదించి భారీ మెజార్జీతో గెలిపించాలని అన్నారు. కొమరారం, బోడు మండలాల ఏర్పాటుతో పాటు ఇల్లెందు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. హరిప్రియ ఈ ప్రాంతానికి కావాల్సిన విషయాలను అవసరాలను నా దృష్టికి తీసుకొచ్చిందని గెలిచాక తప్పకుండా ఇల్లెందుకు వచ్చి వాటన్నింటినీ నెరవేర్చుతానన్నారు. ముందుగా ప్రజా ఆశీర్వాద సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సభలో ఎంపీ నామానాగేశ్వర్‌రావు, మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతి రాథోడ్, జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగాకాంతారావు, ఎంపీ మాలోతో కవిత, ఇల్లెందు నియోజకవర్గ ఇంఛార్జీ, రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ మధుసుదనాచారి, మాజీ ఎమ్మెల్సీ పూల రవిందర్, తెబొకగాసం అధ్యక్షులు వెంకట్రావు, రాజిరెడ్డి, ఆర్టీఏ కమిషనర్ డా.శంకర్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, మహబూబాబాద్ జడ్పీఛైర్మన్ ఆంగోతు బిందు, కోనేరు చిన్ని, కంచర్ల చంద్రశేఖర్, ఇల్లెందు ప్రాంత భారాస ప్రజాప్రతినిధులు, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

**-గిరిజనేతరులకు ఏజెన్సీ ప్రాంతంలో పట్టాలివ్వాలి: ఎమ్మెల్యే హరిప్రియ**
సుదీర్ఘ చరిత్రగల ఇల్లెందు ప్రాంతం గడిచిన పదేళ్ల కాలంలో భారాస ప్రభుత్వ పాలనలో సీఎం కేసీఆర్ కృషితోనే అభివృద్ధిని సాధించగలిగామని అన్నారు. ఏజన్సీ మారుమూల ప్రాంతాల్లోను సీసీ రోడ్లు, ఇంటింటికీ నల్లా నీరు, మిషన్ కాకతీయ పనులతో లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. 24గంటల ఉచిత కరెంటును అందించడంతో పాటు రైతులకు రైతు బంధు, రైతు భీమా అందిస్తూ రైతుల కుటుంబాలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్, ఆసరా ఫించన్లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో దశాబ్దాలుగా పోడు రైతులు ఇబ్బందులు పడుతుంటే పోడు పట్టాలందించి రైతులను భూములకు హక్కుదారులుగా చేసిన ఘనత భారాస ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పరిష్కరించాల్సిన సమస్యలున్నాయని ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌గా, కొమరారం, బోడు పంచాయి తీలను మండలాలుగా ఏర్పాటు చేయాలని, గిరిజను లతోపాటుగా గిరిజనేతరులకు పట్టాలు పంపిణీ చేయా లని కోరారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు బయ్యారం ఉక్కు పరిశ్రమను నెలకొ ల్పాలని ఫలితంగా నిరుద్యోగ సమస్యకు దారిచూ పినట్లవుంతుందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా మూడు పంటలు మొక్కజొన్నలే పండిస్తున్న క్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇల్లెందు రైల్వేస్టేషన్ పునరుద్దరణకు ముఖ్యమంత్రిగా ప్రత్యేక చొరవచూపాలని ఎమ్మెల్యే హరి ప్రియ సీఎంను కోరారు. కరోనా కష్టకాలంలోను గర్భ వతిగా ఉండికూడా మీకు తోడుగా నిలిచిమీతో కలిసి నడిచానని పేర్కొన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా తలచి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం: కోదండరామ్

## తెలంగాణ ఉద్యమకారులకు అండగా కాంగ్రెస్ : తుమ్మల



ఖమ్మం నవంబర్ 1, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులకు భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్‌పార్టీకి ఉద్యమకారులు అండగా ఉండాలని ఉద్యమ నేత, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ పిలుపునిచ్చారు. బుధవారం ఇక్కడ ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశంలో ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన మాట్లా డారు. తెలంగాణ ఉద్యమకారుల స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆశలు, ఆశయాలు, వారు జీవితాలు మెరుగు పడాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వారి జీవితాలకు అర్థం లేకుండా పోయిందన్నారు. ఉద్యమకారు లకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం, 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి పది లక్షల నగదు, నామినేటెడ్ పదవుల్లో 25 శాతం రిజర్వ్ కేటాయించడానికి ప్రాధాన్యత కల్పిస్తుం దన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుంటే ప్రజల జీవితాల్లో మార్పు రాద్దన్నారు. అవినీతి, అనేక అక్రమాలకు, ప్రభుత్వం కొమ్ముకాసిందన్నారు. కాళేశ్వరంలో విపరీతమైన అవినీతి జరిగిందని, రికార్డు స్థాయిలో నిర్మాణం పూర్తి చేయాలన్న ధ్యాసతో నాణ్యతను పూర్తిగా



వదిలేశారన్నారు, దీని ఫలితంగా మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌లు కుంగిపోయి ప్రమాదంలో పడ్డాయన్నారు. ఇంత అవినీతిని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎక్కడా జరగలేదన్నారు. ఉద్యోగ నియామ కాల్లో స్పష్టత లేకుండా నిరుద్యోగులను అయోమ యానికి గురి చేస్తున్నారన్నారు. నిరుద్యోగులపై నిందలేసి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పెద్దల సహకారంతోనే భూకబ్జాలు, గుట్టల మట్టిని కొల్లగొడుతు న్నారన్నారు. వాస్తు పేరుతో సచివాలయం కూల్చివేయడం వంటి పనుల తో ప్రజల సొమ్ము దుబారా జరిగిం దన్నా రు. ఈ



సమావేశంలో ఎర్నేనేని రామారావు, గోపగాని శంకరరావు, అర్వపల్లి విద్యాసాగర్, అర్వపల్లి సుధాకర్, గుంతేటి వీరభద్రం, డాక్టర్ఎం.ఎఫ్ గోపినాథ్, పద్మాచారి, సురేందర్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, గొట్టెముక్కల శ్రీనివాస్, మస్తాన్, కాంతేశ్వరరావు, భసాట హనుమంతరావు, భూక్యా శ్రీనివాస్‌నాయక్, రాంబాబునాయక్,



భట్టు రాజేంద్ర, విజయ్, మల్లెల రామనాథం, ఐలయ్య, నారాయణసింగ్, దాసరి శ్రీనివాస్ , బోడా రమేష్ నాయక్, చావా రమేష్‌నాయక్, అజ్మీరా శివనాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తో మధిర అభివృద్ధి సాధ్యం

**-మధిరలో పట్టణంలో లింగాల ప్రచారం**

మధిర,నవంబర్1ప్రభాతవార్త

మధిర నియోజకవర్గంతో పాటు మధిర మున్సిపాలిటీ మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్‌ప్రభుత్వం, సిఎం కెసిఆర్‌తో సాధ్యమని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. బుధవారం మధిర పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత మధిర రూపురేఖలను మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గా మధిర నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమపథకాలను అందించడంతో పాటు నిత్యం అందుబాటులో



ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసానని, తనను మీబిడ్డగా అశీర్వదించి తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే మీసేవకునిగా ఈప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ గెలుపు లక్ష్యంగా మధిర నియోజకవర్గంలో నాయకులు ప్రచారాన్ని విస్తృతం చేసారు. మధిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులతో పాటు సంక్షేమపథకాల వర్తింపులో జిల్లాలో అగ్రబాగాన నిలిచిందన్నారు. మధిరలో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ మండల,పట్టణ బాద్యులు పలువురు కౌన్సిలర్‌లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

-

## జమలాపురం పాదయాత్రను చేపట్టిన తెదేపా



మధిర,నవంబర్1ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదలైన సందర్భంగా మధిర తెలుగుదేశం పార్టీ శ్రేణులు మధిర పట్టణం నుండి జమలాపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్రను నిర్వహించారు. ఈయాత్రను ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పైశాచిక మనస్థత్వంతో అక్రమకేసులను బనాయించి వ్యవస్థలను అధికారంతో గుప్పిటపెట్టుకుని చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయించారని, ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో జరుగుతున్న ఎన్నికల్లో జగన్‌కు స్నేహహస్తం అందిస్తున్న కెసిఆర్ ఓటమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులో అరెస్ట్ వ్యవహారంలో సూత్రదారులు,పాత్రధారులైన మోడి,జగన్‌లతో పాటు వారికి వంతపాడే కెసిఆర్‌లను ప్రజలు పాతాళానికి తొక్కెరోజులు దగ్గరపడ్డాయని రాష్ట్రనాయకుడు శేఖర్‌బాబు,ఖమ్మం పార్లమెంటరీపార్టీ ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అన్నారు. పాదయాత్రగా బయలుదేరిన శ్రేణులకు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సూరంశెట్టికిశోర్, చావావేణు,కోట వెంకటకృష్ణ, వంశీకృష్ణలతో పాటు పలువురు సంఘీబావం ప్రకటించి కొంతదూరం సాగారు. జమలాపురం గ్రామంలో ప్రత్యేకంగా చంద్రబాబు ఆరోగ్యం కుదుటపడాలని, ఆయనపై జరుగుతున్న కుట్రలకు చరమగీతం పాడేవిధంగా ఆయనకు ఆశీస్సులు అందించాలని పూజలను చేసినట్లు నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా ఐటిడిపి రాష్ట్ర నాయకుడు వేమూరిసునీల్, చెరుకూరికృష్ణారావు,పాశంరామనాథం,గద్దలప్రకాశరావు,మందడపుశ్రీనివాసరావు,దేవభక్తునివెంకట్, గడ్డం రమేష్, యలమంచిలి శివ, వేడ్ వెంకటేశ్వరరావు, లీలాప్రసాద్,మేడేపల్లిరాణి,కోనేరురాణి,మన్నేపల్లిస్వర్ణకుమారిలతో పాటు పార్టీనాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

పెనుబల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త



అనారోగ్యంతో మండల పరిధిలోని గణేష్‌పాడు గ్రామానికి చెందిన వీఆర్ఏ రావూరి నాగరత్నం బుధవారం ఉదయం మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నాగరత్నం పరిస్థితి విషమించడంతో తన స్వగ్రామంలో గణేష్‌పాడు గ్రామంలో మృతిచెందారు. మృతదేహాన్ని పెనుబల్లి తహశీల్దార్ ప్రతాప్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి రామారావు, యుడిసి లక్ష్మయ్య, సర్వేయర్ ఈశ్వరి, మండల రెవెన్యూ సిబ్బంది సందర్శించి కుటుంబానికి సానుభతి తెలిపారు.

### విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

పెనుబల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త



విద్యుత్‌షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలోని వియం. బంజర్ సోమ్లా నాయక్ తండాకు చెందిన ఇస్లావత్ రాంబాబు (40) పొలంలో మోటార్ స్విచ్ వేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గుండెలు పగిలేలా కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు గ్రామస్థులను కలిచివేసింది. రాంబాబు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### మద్యం బాటిళ్లు స్వాధీనం

కామేపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో షేక్ రఫియా బెల్ట్ షాపులో 30 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ఆమె పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. ప్రవీణ్ కుమార్ బుధవారం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం బాటిలంల విక్రయానికి పాల్పడుతుండడంతో ఆమె వద్ద సుమారు రూ 5940 విలువ కలిగిన మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

### లగడపాటి నెహ్రూకు మాతృవియోగం

తల్లాడ, నవంబర్ 01, ప్రభాతవార్త



కోట మైసమ్మ తల్లి ఆలయ కమిటి చైర్మన్, మాజీ సూర్య కళాశాల చైర్మన్ అయిన లగడపాటి నెహ్రూకు మాతృవియోగం కలిగింది. బుధవారం తెల్లవారుజామున నెహ్రూ మాతృమూర్తి లగడపాటి భాగ్యమ్మ (88) మృతిచెందారు. ఈమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉండగా, మరణ వార్త తెలియగానే తల్లాడకు చెందిన వ్యాపారులు జవ్వాజి సుబ్బారావు, జవ్వాజి నరసింహారావు, బొజ్జా వెంకటేశ్వర్లు, పసుమర్తి భద్రయ్య, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పసుమర్తి అనంతరాములు తదితరులు భాగ్యమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### ప్రచార వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

మధిర,నవంబర్1ప్రభాతవార్త



మధిర శాసనసభ్యుడు మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచార వాహనాన్ని ఢీకొని గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. బుధవారం మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామం వద్ద మధిర వైపుకు వస్తున్న ప్రచారవాహనాన్ని వేగంగా రోడ్డుమీదకు వస్తున్న మందలపుతిరుపతిరావు,బత్తులవెంకటేశ్వరరావులు నడుపుతున్న ద్విచక్రవాహనం ఢీకొంది. ఈప్రమాదంలో గాయపడిన వారిని అక్కడే ఉన్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు స్పందించి వారిని వైద్యసేవలకోసం ఆసుపత్రికి తరలించారు.




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టిశ్రీరాములకు ఘననివాళి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం భద్రాచలం బ్రిడ్జి సెంటర్‌లో నాలుగు రోడ్ల కూడలి వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. తెలుగు రాష్ట్రం ఏర్పాటు కావడానికి ఆత్మబలిదానం చేసిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వీ.సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎస్కె అజీం, లాయర్ పామరాజు తిరుమలరావు, ఎం.సిద్దార్థ, అజయ్, శుభాకర్, జాడి వెంకట్, రామారావు, జే.గోవర్ధన్, సాయి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.84వేలను సీజ్ చేసిన పోలీసులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలంలోని కూనవరం రోడ్డు చెక్‌పోస్టు వద్ద సీఐ నాగరాజురెడ్డి తన సిబ్బందితో బుధవారం ఎన్నికల విధులలో భాగంగా వాహనాల తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో ఒక వాహనంలోని వ్యక్తి వద్ద రూ.84వేల నగదు ఎటువంటి పత్రాలు లేకుండా ఉండడం వల్ల స్వాధీనం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ఏఎస్సై సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి బుధవారం చిన్ననల్లిబెల్లి గ్రామశివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా నాటుసారాను తరలిస్తున్న సుజ్ఞానపురం గ్రామానికి చెందిన గుగులోత్ రాంప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 8 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో తక్కువ ధరకు నాటుసారాను కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రంలో విక్రయిస్తున్నట్లు దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు. నాటుసారాతో పాటు ద్విచక్రవాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పచ్చని తెలంగాణలో చిచ్చుపెడుతున్న కాంగ్రెస్

జఫర్‌గఢ్, నవంబరు 1 ప్రభాతవార్త :

ఎంతో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చిచ్చు పెడుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్‌చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు కలిసి ప్రభాకర్‌రెడ్డిని కత్తితో దాడిచేసిన వారిని శిక్షించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యచేసేందుకు పన్నాగం పన్నిన కాంగ్రెస్‌పార్టీపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఎంతో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు హత్యారాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. రాజకీయాలంటే స్నేహపూర్వకంగా ఉండాలి కానీ ఇలా ఒకరిపై ఒకరు చంపుకునే విధంగా ఉండకూడదని, ఎప్పుడూ రాజకీయాలు శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని హితవుపలికారు. క్లస్టర్ ఇన్‌చార్జిలు, పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఇల్లందుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## యువకులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ రాజ్‌కుమార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని అంజనాపురం గ్రామం నందు బూర్గంపాడు ఎస్ఐ రాజ్‌కుమార్ అంజనాపురం యువతీ, యువకులకు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున యువకులు ఎటువంటి రెచ్చగొట్టే కార్యక్రమాలు, దుష్ప్రవారాలు చేయకూడదని అలాగే మద్య పానానికి దూరంగా ఉండాలని బెల్టుషాప్‌లు నడపకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ..అతిగా ఆవేశపడి మీబంగారు భవిశ్యత్తుని నాశనం చేసుకోకూడదని, లా అండ్ ఆర్డర్‌కు ఆటంకలం కలిగించొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేగా సమక్షంలో ఘనంగా పూర్ణచంద్రరావు జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ చంద్రరావు జన్మదిన వేడుకలు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో లక్ష్మీపురం జెడ్పీటీసీ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా చల్లకోటి పూర్ణకు ప్రభుత్వ విప్ రేగా, బూర్గంపహాడ్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేయించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీను, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాస్, బాలి శ్రీహరి, బిట్రా సాయిబాబు, బీఆర్ఎస్ యువ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టాలి : ఎంపిఓ వెంకటేశ్వర్లు

పినపాక, నవంబర్ 01, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. మండలంలో పలు పంచాయతీల్లో బుధవారం పర్యటించిన ఆయన క్రాస్‌రోడ్డు నుంచి జగ్గారం పంచాయతీ వెంకటేశ్వరపురం వరకుఆర్‌బి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చిచెట్లను తొలగించే పనిని కార్యదర్శుతో పాటు దగ్గరుండి చేయించారు. అదేవిధంగా టి.కొత్తగూడెం, చేగర్శల జానంపేట, జగ్గారం, మల్లారం పంచాయతీల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. పంచాయతీల్లో గ్రామాల్లో వీధులను శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో గత కొంతకాలం నుంచి నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌ను ఎంపిఓ వెంకటేశ్వర్లు దగ్గరుండి శుభ్రం చేయించారు. పంచాయతీల్లోప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్‌పై విడుదల అవ్వడంతో దుమ్ముగూడెం మండలం టీడీపీ నాయకులు బుధవారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. చంద్రబాబునాయుడు మధ్యంతర బెయిల్ వచ్చిన సందర్భంగా సంఘీభావం తెలిపిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతూరి ప్రసాద్, గుండపునేని వెంకటేశ్వరరావు, కెల్లా వేణుగోపాల్, కారం గోపాల్, కొటారి రామకృష్ణ, రాంబాబు, పుట్టా మూర్తి, మిడియం వీరయ్య, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**-మిఠాయిలు పంచుకున్న టీడీపీ నాయకులు**

స్కిల్ నైపుణ్యాభివృద్ధి కేసులో 52 రోజుల పాటు జైలులో ఉండి మధ్యంతర బెయిల్‌పై నారా చంద్రబాబునాయుడు విడుదల అవ్వడం పట్ల దుమ్ముగూడెం మండలానికి చెందిన టీడీపీ నాయకులు కూరం బొర్రయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు బుధవారం మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో నీతికి, నిజాయతీకి మారుపేరుగా చంద్రబాబునాయుడు పనిచేశాడని, ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఎటువంటి మచ్చ లేకుండా స్కిల్స్ స్కాంలో చంద్రబాబునాయుడు నిజాయతీ నిరూపించుకుని కడిగిన ముత్యంల బయటకు వస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లం గణపతి, సోందె వీరస్వామి, మచ్చా శ్రీరాములు, కొర్సా లక్ష్మయ్య, కల్లూరి ప్రసాద్, తామ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలో చేరిన వివిధ పార్టీ కార్యకర్తలు

దేవరుప్పుల, నవంబరు 1 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీ మండల అధ్యక్షులు భాగాల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి జిట్టబోయిన జగన్, చిలుకాని అశోక్‌యాదవ్,చిలుకాని మల్లేశ్, చిలుకాని దయాకర్, గుర్రం ప్రవీణ్, నవీన్, చుక్క రజనీకాంత్‌లకు బీజేపీ పార్టీకండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు విధానాలు నచ్చి పార్టీలో అనేకమంది చేరుతున్నారని, పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కార్యక్రమంలో ఎస్టీమోర్చా పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌నాయక్, మానుకోట జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, రాజోజు నరసింహాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

**- లేగ రామ్మోహన్‌రెడ్డి**

దేవరుప్పుల, నవంబరు 1 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, చిన్నమడూరు గ్రామాలలో బుధవారం పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేగ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు తెలియచేస్తూ అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఓటువేసి రాష్ట్రంలో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీని అధికారంలోకి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత సృజన్, దుబ్బ రాజశేఖర్, కాసాని సత్తయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతు పలకండి: కొండబాల

*ఎర్రుపాలెం,నవంబర్ 1, ప్రభాతవార్త :*

కారు గుర్తుకు ఓటేయండి, కేసిఆర్ ప్రభుత్వానికి మద్దతు పలకండి, గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొండ బాల కోటేశ్వరరావు అన్నారు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గెలిపే లక్ష్యంగా ఎర్రుపాలెం మండలంలోని విలేకరుల సమావేశంలో బుధవారం మండల పార్టీ కార్యాలయం ఎర్రిపాలెం లో మాట్లాడారు మధిర అసెంబ్లీ నియోజకవర్గం కేసిఆర్ ప్రభుత్వంలో భాగస్వామ్యం భాగస్వామంగా ఉండాలంటే కారు గుర్తుకి ఓటేయాలని కోరారు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని ఆయన



కార్యకర్తలకు తెలిపారు ప్రతిపక్ష నాయకులు చెబుతున్నట్లు గజరాత్ రాష్ట్రంలో కానీ కర్ణాటకలో కానీ ఐదు గంటల కరెంటు కూడా ఇవ్వలేని పరిస్థితి అని దేశాన్ని 70 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీకి దళితులకు దళిత బంధు ఇవ్వాలని ఆలోచన ఇంతకు ఇంతకు మందు ఎందుకు రాలేదు అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు గ్యారంటీగా గెలుస్తామని హత్య రాజకీయాలతో ప్రజలని నాయకులను భయభ్రాంతుల గురిచేస్తూ పబ్బం గడుపుతున్నారు అన్నారు మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండేలా ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి కమల రాజును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపితంచాలని కోరారు ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ జెడ్ పి టిసి శీలం కవిత ఎంపీపీ దేవరకొండ శిరీష బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంజశివరావు సర్పంచుల సంఘం అధ్యక్షులు మొగిలి అప్పారావు మూల్పురి శ్రీనివాస సంక్రాంతి కృష్ణారావు పురుషోత్తం రాజు కత్తులు దేవరకొండ రవి సురవనేని రామకోటయ్య భాస్కర్ రెడ్డి బాల రాఘవరెడ్డి సక్కుర్తి కిషోర్ పార్టీ నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు.

# ఎస్ఇఏఎస్ స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే

*చింతకాని, నవంబర్ 1, ప్రభాతవార్త :*

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేందుకు ఈ నెల 3వ తేదీన చింతకాని మండలంలోని ఎంపిక చేయబడిన 19ప్రభుత్వ, 4ప్రైవేట్ మొత్తంగా 23పాఠశాలల్లో 3వ తరగతి, 6వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి మోదుగు శాంసన్ తెలిపారు. మండలం మొత్తంగా 3వ తరగతిలో 246మంది విద్యార్థులు, 6వ తరగతిలో 250మంది విద్యార్థులు, 9వ తరగతిలో 246మంది విద్యార్థులు మొత్తంగా 742మంది విద్యార్శులు ఈ పరీక్షలకు హాజరౌతున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు 32మంది ఫీల్డ్ ఇన్వస్టిగేటర్లును నియమించడం జరిగింది. ఈ పరీక్ష నిర్వహించే విధానంకు సంబంధించి బుధవారం ఎంపిక చేయబడిన పాఠశ్శాలల ప్రధానోపాధ్యాయులకు, పరీక్ష నిర్వహ ణకు నియమించబడిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు మధ్యాహ్నం 2గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకాని నందు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలను భద్రపరచడం జరిగింది. 3వ తేదీన పరీక్షను పకడ్బందీగా నిర్వహజంచ వల్సిందిగా



పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమైనది. పరీక్ష రోజు ఎంపిక చేయబడిన విద్యార్థులందరూ పాఠశాలకు హాజరగునట్లు కృషి చేశామని మండల విద్యాశాఖాధికారి ఎం శ్యాంసన్, మండల నోడల్ అధికారి వి శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల కోఆర్డినేటర్లు సీహెచ్ శ్రీనివాసరావు, కె వెంకటశ్వర్లు, చింతకాని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వరశర్మ తెలిపారు.

## నిరుపేదలకు దుప్పట్లు, దస్తులు పంపిణీ

*చింతకాని,నవంబర్ 1, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో క్రీస్తు సంఘం వారి ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా క్రీస్తు సంఘం పాస్టర్ వేముల ఆకాష్ మాట్లాడుతూ..... నిరుపేదలకు గత 28సంవత్సరాల నుండి సుమారు 30 నుండి 40మందికి ప్రతి సంవత్సరం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కర్యాక్రమంలో నామవరం అనంతసాగర్, చింతకాని గ్రామాలకు సంబంధించిన నిరుపేదలకు పూర్తిగా పూట గడవని వారిని ఎన్నుకొని వారిని ఈ విధంగా ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు సంఘం జగ్గయ్యపేట పాస్టర్ విజయరాజు, ప్రకాష్, దేవిడ్‌రాజ్, విశ్వవాణి, పాస్టర్ విజయ్‌కుమార్, సీబీటీ ప్రిన్సిపాల్, మహేష్,



వేముల శ్రీనివాస్, వారి కుటుంబీకులు, సభ్యులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఓటుహక్కు అందరు సద్వినియోగం చేసుకోవాలి

### -మధిరలో ఓటరుఅవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

*మధిర,నవంబర్1ప్రభాతవార్త*

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు విలువైనదని దీనిని అర్హత కలిగి హక్కు కలిగిన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్ కోరారు. బుధవారం ఆయన మధిరలో ఓటుహక్కుపై అవగాహన సదస్సును, విద్యార్థుల వాల్‌పేయింగ్‌లను పరిశీలించి, స్వయంగా ఆయన దేశచిత్రపటాన్ని గీసి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపారు. అనంతరం ఓటుహక్కు ప్రాధాన్యతపై శ్రీనిధి జూనియర్,డిగ్రీ కళాశాల విద్యార్థుల చే ఏర్పాటుచేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని టివిఎం ఉన్నతపాఠశాలలో జరుగుతున్న ఎన్నికల సిబ్బంది శిక్షణాశిబిరాన్ని సందర్శించిన ఆయన వారితో పలు అంశాలపై చర్చించారు. అనంతరం మధిర మండల పరిధిలోని ఖాజీపురంగ్రామంలో



ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూంలను ఆయన పరిశీలించిన పలు సూచనలు చేసారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఖమ్మం ఆర్డీవో గణేష్,మధిర తహశీల్దార్ వెంకటేశ్వర్లు, డిటి కె.రాజేష్, మున్సిపల్ కమీషనర్ అంబటిరమాదేవి. శ్రీనిధి కళాశాల అధినేత అనిల్‌నెహ్రూ. ప్రిన్సిపాల్ తాళ్ళూరిరమేష్, అధ్యాపకులు, భరత్‌విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుడు నాగరాజు లతో పాటు రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్టాపురం వాసి సైదులుకు డాక్టరేట్

*మధిర,నవంబర్1ప్రభాతవార్త*

మధిర మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన బి.సైదులుకు ఉస్మానియా యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. మంగళవారం ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో స్టాటిస్టిక్స్ విబాగంలో చేసిన పరిశోధనాత్మక అంశాలకు గాను సైదులుకు పిహెచ్‌డి పట్టాను అందచేసారు. యూనివర్శిటీ విసి ప్రొ.వి.రవీందర్, అడోబ్ సిఇవో పద్మశ్రీ శాంతనునారాయణ్ చేతుల మీదుగా ఈపట్టాను అందుకున్నారు. గ్రామానికి చెందిన సైదులు గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడం పట్ల గ్రామపెద్దలు, మండలానికి చెందిన పలువురు విద్యావేత్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.




## మిర్చి రైతులను ఆదుకోండి



*బోనకల్, నవంబర్ 01, ప్రభాతవార్త*

తెగులు దొప్పలాంటి వైరస్ సోకి నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని సిపిఐ బోనకల్ మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో తెగులు, దొప్ప వైరస్ సోకిన పంట పొలాలను సిపిఐ బోనకల్ మండల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి మిర్చి రైతులను వైరస్ ఎన్నో ఇబ్బందులక గురి చేస్తుందన్నారు. 202, 22 సంవత్సరాల కాలంలో నల్లనల్లి, ఎర్రనల్లి మిర్చి రైతులను అప్పుల పాలు చేసిందన్నారు. ప్రతి సంవత్సరం ఏదోఒక వైరస్ మిర్చి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ దిగుబడి తగ్గేలా చేస్తున్నా వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటి వరకు ఎర్రనల్లి, నల్లనల్లి ఎందుకు వస్తుందో తెలుసుకోవడం శోచనీయమన్నారు. ఈ సంవత్సరం తెగులు, దొప్పలతో మిర్చి పంట మొత్తం దెబ్బ తింటుందన్నారు. గత సంవత్సరంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వ ఏ మాత్రం సహాయం చేయలేదన్నారు. ఈ సంవత్సరం మిర్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో మిర్చి రైతుల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకిన పవన్, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, మండల నాయకులు ఏనుగు రవి, రైతులు గంగదేవుల రామకృష్ణ, గంగదేవుల నాగయ్య, చంపసాల వెంకట కృష్ణ, గంగదేవుల నరసింహా, కొండపనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా మారిన బోనకల్ ప్లైఓవర్



*బోనకల్, నవంబర్ 01, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని గల ప్లైఓవర్ గుంతలమయంగా మారి అనేక ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ప్లైఓవర్ నిర్మాణం జరిగిన తక్కువ కాలంలోనే పైన ఉన్నటువంటి సిసి రోడ్డు పగిలి ఇనుప చువ్వలు బయట పడడంతో గుంతలు పడి వేగంగా వస్తున్న వాహనాలకు దగ్గరకు వచ్చే వరకు కనపడకపోవడంతో అదుపు తప్పి వాహనాలు ఢీకొన్న సంఘటనలు ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు కిందపడిపోయి గాయాల పాలు కావడమే కాకుండా మృతి చెందిన సంఘటన కూడా లేకపోలేదు. ఆర్అండ్‌బి అధికారులు ప్రతి రోజు ఈ ప్లైఓవర్‌పై తిరుగుతూ చూస్తున్నారే తప్ప తాత్కలిక మరమ్మతులు చేపట్టడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో పాటు ప్లైఓవర్ అంధకారంలో ఉండి పగిలిపోయిన సిసిరోడ్డు గుంతలు ద్విచక్ర వాహనదారులకు కనపడక కింద పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ ప్లై ఓవర్ నుంచి మంత్రి,, ఎంపి, ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్, మండల ప్రజాప్రతినిధులు, మండలాధికారులు అందరూ ఈ ప్లై ఓవర్ నుండి వస్తూ, వెళ్లుతుంటారు. కాని వారికి ఈ గుంతలు, రాత్రి వేళ చీకటి కనిపించడం లేదాని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నాయకులకు ఎన్నికల మీద ఉన్న ధ్యాస ప్రమాదాలు జరిగే ఈ ప్లై ఓవర్‌పై లేదంటూ విమర్శలు వస్తున్నాయి. ఏ నాయకుడు కాని, ఏ అధికారి కాని పట్టించుకోవడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు నిద్రమత్తు వీడి గుంతల మయంగా మారిన ప్లై ఓవర్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల బారి నుంచి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# భూ కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**- కేసు నమోదు చేసి**

**రిమాండ్‌కు పంపిన పోలీసులు**

*పాల్వంచ క్రైం, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండల వ్యాప్తంగా ఒక యూనియన్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ ప్రైవేట్ భూములను కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తిని పాల్వంచ పట్టణ పోలీసులు అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. పట్టణ ఎస్సై బాణాల రాము తెలిసిన వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీకి చెందిన షేక్ రహీమున్నీసాకు ఇందిరమ్మ కాలనీ కింద ఇల్లు వచ్చింది. ఆర్థిక స్తోమత లేక ఇల్లు సగంలోనే నిలిచిపోయింది. ఆ తర్వాత తన భర్త చనిపోవడంతో తన పుట్టింటికి వెళ్లిపోయింది. హైదరాబాద్‌లో తన తల్లి వద్ద ఉంటూ రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఇదే అదునుగా భావించిన కబ్జాకోరు వానపాకుల రాంబాబు అనే వ్యక్తి తన అనుచరులైన భద్రమ్మతో ఇంటి పైకప్పు ఏర్పాటు చేపించి ఆమెను అందులో నివాసం ఉంచుతున్నాడు. విషయం తెలుసుకున్న రహీమున్నీసా ఇదేంటి నా ఇంటిలో మీరు ఉంటున్నారని అడిగితే నీ దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించారు. తమ యూనియన్‌లో చేరితే మరోచోట 90 గజాల స్థలం ఇప్పిస్తామని, ఇదే ఇల్లు కావాలంటే కుదురదని బెదిరించారు. ఈ విషయంపై బాధితురాలు పట్టణ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే స్పందించిన టౌన్ ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఆ ఇల్లు రహీమున్నీసా ది అని నిర్ధారణ కావడంతో కబ్జాకు పాల్పడిన రాంబాబుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఏడుకొండలు

*చంద్రుగొండ, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



ఖమ్మం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో చంద్రుగొండ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుతల ఏడుకొండలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మండల మాజీ ప్రధాన కార్యదర్శి గాదె శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ చాపలమడుగు లక్ష్మణరావు, సాంబ, కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో రూ.2.53 లక్షల నగదు పట్టివేత

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున పోలీసులు ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాల్లో అక్రమంగా డబ్బు, మద్యం తరలి పోకుండా ఉండేందుకు కట్టడి చేస్తున్నారు. బుధవారం రాత్రి భద్రాచలంలో వాహనాలు తనిఖీ చేయగా రూ.83 వేలు, దమ్మపేటలో రూ.1.70 లక్షలు కలిపి మొత్తం రూ.2 లక్షల 53 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి సరైన ఆధారాలు చూపిస్తే వాటిని తిరిగి అందజేయడం జరుగుతుందని అన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార రథాన్ని అడ్డుకున్న దివ్యాంగుడు

**- సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న వీడియో**

*కొత్తగూడెం, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తరపున గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న వాహనాన్ని ఓ దివ్యాండుగు అడ్డుకొని నిలదీశాడు. మాకేమి చేశారని ప్రచారం చేస్తున్నారంటూ కొద్దిసేపు కదలనివ్వలేదు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... జిల్లాలోని సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో బుధవారం వనమా ప్రచార రథాన్ని అదే గ్రామానికి చెందిన దివ్యాంగుడు అడ్డుకున్నాడు. దళితబంధు పథకంలో పేదలైన దళితులకు ఈ పథకం ఇవ్వడానికి మూడు లక్షల రూపాయలు ఎందుకు ఇవ్వాలంటూ ఎమ్మెల్యేను నిలదీశాడు. మా ఏరియాలో ప్రచారం నిర్వహిస్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరించాడు.

## విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతి

*పాల్వంచ క్రైం, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని దంతెలబోర గ్రామంలో మల్టీ వర్కర్‌గా పనిచేస్తున్న కుంజా వెంకటేష్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడు కుంజా వెంకటేష్ అనే వ్యక్తి మరికొందరితో విద్యుత్ సహాయంతో చేపల వేటకు వెళ్లాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*జనగామ, నవంబరు 1 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలకేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నేత కార్మికుడు వెంగల్‌దాస్ శ్రీనివాస్ అకాల మరణం చెందగా బుధవారం సర్పంచ్ పసునూరి మధుసూదన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక క్వింటాల్ బియ్యం అందచేశారు. అదేవిధంగా మంత్రి దయాకర్‌రావుకు సర్పంచ్ ఈవిషయాన్ని తెలియచేయగా మంత్రి ఆదుకుంటామని తెలిపారన్నారు.

# మనబిడ్డల బంగారు భవిష్యత్‌కోసం హస్తం గుర్తుకు ఓటువేయండి

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త :*



మనబిడ్డల బంగారు భవిష్యత్‌కోసం హస్తం గుర్తుకు ఓటువేయాలని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలో దుర్గమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం పెంబర్తి, ఎల్లంల, సిద్దెంకి, పెద్దరాంచర్ల గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రచారం చేశారు. పెంబర్తి గ్రామంలో వివిధ పార్టీ ల నుంచి వందమంది కాంగ్రెస్‌లో చేరగా వారికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు ఇద్దరూ కబ్జాకోరులు అని, ఇలాంటి వ్యక్తికి ఓటువేసి పిల్లల భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దని ఆరోపించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ వాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి మీ పెన్షన్లు పోతాయని, రైతుబందు రాదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని అలాగే అమలు అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుంకరిశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, లింగాల నర్సిరెడ్డి, వడ్లకొండ పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు, సిద్దెంకి గ్రామసర్పంచ్ సుంకరి నిర్మల, యూత్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్క శ్రీనివాస్, సిద్దెంకి ఉపసర్పంచ్ ఉపేందర్‌రెడ్డి, పారుపల్లి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ వంగాల కళ్యాని, బంద్రుసిద్దులు, కాముని జయ, కొండల్‌రెడ్డి, సలేంద్ర శ్రీనివాస్, గాదెపాక మహేందర్, కొటేశ్వరరావు, గొలుసుల దుర్గేష్, అంబాల శ్రీనివాస్, సంకటి యాదగిరి, గొలుసుల దుర్గాచలం, యండి.సర్వర్, గాజుల రాజు, సాంబయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాల్లారా ఖబడ్దార్

*రఘునాథపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ గుండాల్లారా ఖబడ్దార్.. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపైన ఈగ వాలినా సహించేది లేదని రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కిందిస్థాయి కార్యకర్తలు చేస్తున్న హత్యా రాజకీయాలతో బీఆర్ఎస్ గెలుపు ఆపలేరని వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ హత్యాయత్నం చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈనెల 2న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ముఖ్యకార్యకర్తల సమావేశం ఉంటుందని, రామన్నగూడెం, కోడూరు, గబ్బెట, కన్నాయపల్లి, మల్లంపల్లి, శివాజీనగర్, కంచనపల్లిలో నిర్వహించే సమావేశాలకు మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు అధికసంఖ్యలో హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, పార్టీ సీనియర్‌నాయకులు దొనికల రమాదేవి, కావటిరాజయ్య, జేరిపోతుల మహేందర్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బచ్చన్నపేట మండల బీజేపీ నేతలు

*బచ్చన్నపేట, నవంబరు 1 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని బీజేపీ ముఖ్యనేతలు బీఆర్ఎస్‌లో జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బుధవారం చేరారు. పార్టీలో చేరిన వారిలో దబ్బకుంటపల్లి గ్రామ సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి, కొడ్వటూరు ఎంపీటీసీ నీల శైలజ రమేష్, దబ్బకుంటపల్లి గ్రామ ఉపసర్పంచ్ రాపాక రాజు, వార్డుసభ్యులు బండకింది చంద్రం, దాసరి కనకవ్వ, దాసరి శ్రీలత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొంతం స్వామి, దండు యాదయ్య, దాసరి మల్లయ్య, బడకోలు నర్సింహారెడ్డి, చిర్ర మల్లేశం, బుట్టిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాడిశెట్టి శ్రీనివాస్, దాసరి రాజు, నీలం సిద్దులు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ మండలనాయకులు

*దేవరుప్పుల, నవంబరు 1 ప్రభాతవార్త :*

దేవరు ప్పుల మండలంలోని మన్‌పహాడ్ గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కడియం అంజయ్య-శోభ దంపతుల కుమార్తె రేవతి-తిరుమలేశ్ వివాహానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు పార్టీ మండల ముఖ్యనాయకులు ఏల సుందర్ తెలిపారు. సర్పంచ్ వర్రె మధు, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ హుస్సేన్, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి జోగు వీరస్వామి, మాజీసర్పంచ్ దావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారికే పట్టం కట్టాలి

**- యువత రాజకీయాల్లోకి రావాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

*పాల్వంచ రూరల్, నవంబర్ 1 - (ప్రభాతవార్త):*

ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే వారికే పట్టం కట్టాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. బుధవారం మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తోగ్గూడెం, దంతెలబోర, నారాయణరావుపేట, సంగం గ్రామాల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే స్థానికుడిని ఎన్నికల్లో ఎన్నుకోవాలని కోరారు. యువత రాజకీయాల్లోకి రావాలని 75 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో



అవినీతి పేరుకు పోయిందని, దాన్ని అంతమొందించాలని అన్నారు. అక్రమార్కులు, అవినీతి పరులు అడ్డదారిలో సంపాదించిన సొమ్ముతో రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని, ఎన్నికలు రాగానే డబ్బు సంచులతో ఊర్లలో మకాం వేసి ఓట్లకు డబ్బు పంపిణీ చేసి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు చూస్తున్నామని అటువంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షుడు కాటబోయిన వసుంధర, కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, వెంకన్న, అనీల్, మంజుల తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే వనమా జన్మదిన వేడుకలు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 1 - (ప్రభాతవార్త):*



మాజీ మంత్రి, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని ఆయన నివాసంలో కేక్ కట్ చేయించి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొట్టి వెంకటేశ్వరరావు, వట్టికొండ సాంబశివరావు, ఎంపీటీసీలు తరాల రాంమూర్తి, గుగ్రం బాబురావు, వాణి రెడ్డి, శకుంతల, కొండలరావు, భాస్కర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలపై అసెంబ్లీలో వినిపిస్తాం

**- అశ్వారావుపేట స్వతంత్ర అభ్యర్థి వెంకటముత్యం**

*చండ్రుగొండ, నవంబర్ 1 - (ప్రభాతవార్త):*



గిరిజన సమస్యలపై అసెంబ్లీలో వినిస్తానని.. తనకు ఓట్లు వేసి ప్రజలు ఆశీర్వదించాలని అశ్వారావుపేట స్వతంత్ర అభ్యర్థి వెంకటముత్యం అన్నారు. మండలంలో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో నాయకపోడు సేవా సంఘం తరపున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. ఆయన తరపున కళాకారుల బృందం సభ్యులు ఆట పాటలతో వెంకటముత్యాన్ని గెలిపించాలని ప్రచార రథం ద్వారా ప్రచారం చేశారు. రాజకీయ నాయకులు తను ఓట్లను అడ్డుపెట్టుకొని గెలుస్తున్నారని, తాను పదేళ్లుగా నాలుగు, అంబులెన్సులు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవలందిస్తున్నానని అన్నారు. తాను ఏదో ఆశించి ఈ పోటీలోకి రాలేదని గిరిజనుల సమస్యల పట్ల అధికార నవతిపక్ష పార్టీలు పట్టించుకోవడం లేదన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి మాత్రమే పోటీలో తనతో పాటు నాయకపోడు సేవా సంఘం అశ్వారావుపేట నాయకులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

*చుంచుపల్లి, నవంబర్ 1 - (ప్రభాతవార్త):*

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బదావత్ శాంతి అధ్యక్షతన చుంచుపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కోడ్ సందర్భంగా సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా మండలాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకొని అభివృద్ధి చేస్తున్నామని, దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. వాటికి అధికారులు సానుకూలంగా స్పందించి ఎన్నికల కోడ్ అనంతరం సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీవో మంద మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, తహసీల్దార్ కృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.




## మండలంలో టీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**- మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పదవికి ఏడుకొండలు రాజీనామా**

**- తుమ్మల నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు వెల్లడి**

*చండ్రుగొండ, నవంబర్ 1 - (ప్రభాతవార్త):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలం టీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుతల ఏడుకొండలు బుధవారం ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014లో మండల టీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన తనకు 2018 అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ తనకు ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చిన మండల అధ్యక్షుడు కలుపుకోలేక పోవడంతో గత రెండు సంవత్సరాల నుంచి అనేక పార్టీ కార్యక్రమాలు జరిగిన సమాచారం ఇవ్వకుండా పోవడంతో ఇప్పటికే టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీపీ , వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలువురుతో పాటు టీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయినా అధ్యక్షుడు లోను ఎమ్మెల్యేలోను ఎలాంటి మార్పు రాకపోవడంతో ఇప్పటికే మూడు నాలుగు గ్రూపులుగా ఏర్పడి పార్టీని భ్రష్టు పట్టించారన్నారు. ఇలాగైతే తనకు నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం జరగడం లేదు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి తుమ్మల నాయకత్వంలో త్వరలో కాంగ్రెస్‌లో చేరి ఆయనతో కలిసి పనిచేయడానికి తీర్మానించుకున్నట్లు తెలిపారు. త్వరలోనే నాతో పాటు మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో దాదాపు 200 కుటుంబాలకు పైగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారిలో టీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గాదె శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ చావల మధుసు లక్ష్మణరావు, సాంబ, కాశీ ఉన్నారు.

## న్యాయవాదులు ఆత్మీయ సమ్మేళనమును విజయవంతం చేయండి

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 1 - (ప్రభాతవార్త):*

ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ జలవిహార్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా బాధ్యులు పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. నవంబర్ 4వ తేదీన, జలవిహార్‌లో జరిగే న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితర ముఖ్య నాయకులు హాజరవుతారని అన్నారు. బార్ ఉపాధ్యక్షుడు దుండ్రా రమేష్, న్యాయవాదులు పలివెల గణేష్‌బాబు, శెట్టిపల్లి వెంకట రామారావు, జంగాల పద్మనాభరావు, చిరంజీవిరావు, శెట్టిపల్లి వెంకట రామారావు, మల్లెల ఉషారాణి, శాంత, రాచకట్ల సుజాత, శిరీష, వేముల మధుకర్, మహ్మద్ అబ్దుల్ రఫిక్, జయరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం టిక్కెట్‌ను బీసీలకు ఇవ్వాలి

*కొత్తగూడెం, నవంబర్ 1 - (ప్రభాతవార్త):*



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక బీసీ జనాభా కలిగిన కొత్తగూడెం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ బీసీలకు కేటాయించాలని నియోజకవర్గ బీసీ హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఏ ఒక్కరం కూడా ఈ జిల్లాలో బీసీలమైన మేము కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని, బీసీ సంఘం నాయకులు జోగేశ్వర చారీ, వెంకన్న గౌడ్, బండి సత్యనారాయణ, సాంబయ్య, హరిప్రసాద్, కమలాకర్ హెచ్చరించారు. ఇప్పటికైనా బీసీలు ఓటు వేయాలంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం డిమాండ్ చేశారు. అధికార టీఆర్ఎస్ పార్టీ బీసీలకు సీట్ ఇచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇవ్వదని ప్రశ్నించారు.

## 14 కేజీల ఎండు గంజాయి పట్టివేత

*పాల్వంచ క్రైం, నవంబర్ 1 - (ప్రభాతవార్త):*



జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య ఆదేశాల మేరకు సహాయ ఆబ్కారీ అధికారి కరంచంద్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో తనిఖీలు నిర్వహించి 14 కేజీల గంజాయి, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. పాల్వంచ ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న ఆటో స్టాండ్ వద్ద తనిఖీలు జరిపే క్రమంలో ఇద్దరు వ్యక్తులు లగేజీ బ్యాగులు కలిగి అనుమానాస్పదంగా ఉండగా వారిని తనిఖీ చేసి వారి బ్యాగుల్లో 14 కేజీల ఎండుగంజాయిని గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన భవితోష్, ఒరిస్సాకి చెందిన కిషోర్ ఇద్దరు కలిసి ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో ఎండు గంజాయిని కొనుక్కొని భద్రాచలం, పాల్వంచ మీదుగా హైదరాబాద్ తరలించి అక్కడ అధిక ధరలకు అమ్ముతున్నారని సీఐ తెలిపారు. వీటి విలువ రూ.3.5 లక్షల వరకు ఉంటుందని సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సై గౌతమ్, కానిస్టేబుల్స్ హబీబ్‌పాషా, ఎల్‌ఆర్‌కే గౌడ్, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్‌లు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాకు.. అడ్డుకట్ట పడేనా..?

**-ఎన్నికల సమయంలో నిబంధనలను పాతరేసిన అక్రమార్కులు**

**-పాల్వంచ-ములకలపల్లి సరిహద్దుల్లో అక్రమ ఇసుక దందా**



**ములకలపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :** ఏజెన్సీలో ఇసుక అక్రమార్కులకు అసెంబ్లీ ఎన్నికలు వరంలా మారాయి. ఎన్నికల హడావుడిలో అధికారులుంటే అక్రమార్కులు మాత్రం ఇసుక తోడే పనిలో నిమగ్నమయ్యారు. అధికారులకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా ఇసుక అక్రమార్కులు ములకలపల్లి-పాల్వంచ సరిహద్దులో అక్రమ ఇసుక దందాను యధేచ్ఛగా సాగిస్తున్నారు. మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ సీతారాంపురం, చింతలపాడు, గుర్రాలకుంట, ఆనందపురం, పాల్వంచ మండలంలో కుంటినాగులగూడెం, ముర్రేడు వాగు పరిసరాలతో ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణాను అక్రమ వ్యాపారులు సాగిస్తున్నారు. లారీలు...ట్రాక్టర్లలో ఇసుకను డంప్ చేసుకుని బయటి ప్రాంతాలకు రవాణాను యధేచ్ఛగా సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్, పోలీసుశాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఈ ఇసుక అక్రమ దందా మూడు లారీలు...ఆరు ట్రాక్టర్లుగా సాగిపోతుంది. ఈ వ్యవహారమంతా సాక్షాత్తు ప్రధాన రహదారి పక్కనే జరుగుతున్నా కనీసం అధికారులు అటువైపు చూడకపోవడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా మాట అటుంచితే పెద్ద పెద్ద క్వారీలను సైతం ఏర్పాటు చేసుకుని ఇసుక గుట్టలను నిల్వచేసి ఈ వ్యాపారాన్ని ఎలాంటి బెదురూ లేకుండా ఇసుక అక్రమార్కులు సాగిస్తున్నారు. ఈ వ్యవహారంపై పదే పదే ఆరోపణలు రావడంతో రెవెన్యూ అధికారులు కంటితుడుపు చర్యగా నిల్వచేసిన ఇసుక గుట్టల వద్దకు వెళ్లి వాటి చుట్టూ ముగ్గుపోసి సీజ్ చేసినట్లు చూపడం పట్ల పలువురు విస్మయానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా మరోపక్క ఇసుక నిల్వలు సీజ్ చేసిన గంటల వ్యవధిలోనే నిల్వల వద్ద ఇసుకను బయటి ప్రాంతానికి రవాణా చేసేందుకు జేసీబీ, లారీ అక్కడకు రావడం అధికారుల పనితీరును బహిర్గతం చేసినట్లయింది. అయినప్పటికీ మరుసటి బుధవారం కూడా ఇసుక రవాణాకు అక్రమార్కులు సిద్ధం కావడం పట్ల పలువురు అధికారుల తీరును ఆగ్రహిస్తున్నారు. పాల్వంచకు సంబంధించిన ఇసుక మాఫియా నిర్వాహకులకు స్థానికంగా ఉన్న ఓ ప్రజాప్రతినిధి భర్త అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.



## పాలస్తీనా ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

**-ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురహంకార దాడులను వెంటనే ఆపాలని పాలస్తీనాను స్వాతంత్ర్య దేశంగా గుర్తించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు ఉస్తెల జ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం స్వామిలు మాట్లాడుతూ .. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురహంకార దాడుల కారణంగా అమాయక ప్రజలు వేలాదిగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. పాలస్తీనాను స్వాతంత్ర్యం దేశంలో గుర్తించి దాని సార్వభౌమాత్వాన్ని కాపాడాలని వారు కోరారు. గత అనేక సంవత్సరాలుగా తమ దేశం కోసం పోరాడుతున్న పాలస్తీనకు ప్రపంచ దేశాలు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు భూక్యా రమేష్, పట్టణ కో.కన్వీనర్ ఎం.రేణుక, పట్టణ నాయకుడు బండారు శరత్‌బాబు, వై.వెంకట రామారావు, పీ.సంతోష్‌కుమార్, లక్ష్మన్, ఐద్వా జిల్లా నాయకులు ఎన్.లీలావతి, బీ.కుసుమ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కోరాడ శ్రీనివాస్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకులు సంద్ర భూపేంద్ర, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫర్ చేసిన ఆర్డర్స్‌తో రెండు నెలల తరువాత జాయిన్ కావడం వెనుక ఉన్న అంతర్గతం ఏమిటో

**-పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్**



**ఖమ్మం, ప్రభాతవార్త** ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ శ్రీధర్ విద్యార్థి తల్లిపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు తాగి హాస్టల్ విద్యార్థుల ను కొట్టిన ఆరోపణలను కూడా అధికారుల దృష్టిని మళ్లించే విధంగా ఎస్సిడి జిల్లా అధికారి సత్యనారాయణ పక్కదారి పట్టించడం వెనుక ఉన్న అతర్గతం ఏంటని పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ వారిపై మండిపడ్డారు. నూతన బస్టాండ్ దగ్గర ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉందని దానికి నిదర్శనమే హాస్టల్ వార్డెన్ శ్రీధర్ హాస్టల్‌లో తాగి రావడంతో పాటు విద్యార్థులపై చేయి చేసుకోవడం లాంటి అనేక ఆరోపణలతో గత ఆగస్టు నెలలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పేపర్ ప్రకటన చూసి శ్రీధర్‌పై చర్యలు తీసుకోండని ఆర్డర్స్‌పాస్ చేస్తే ఎస్సిడి జిల్లా అధికారి సత్యనారాయణ మాత్రం శ్రీధర్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా రెండు నెలల తరువాత కూసుమంచి హాస్టల్‌కి ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఆర్డర్స్ పాస్ చేయడం ఏంటని వారిని ప్రశ్నించారు. పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ దృష్టికి తీసుకొని వెళ్లగా కలెక్టర్ ఎస్సీడి జిల్లా అధికారి సత్యనారాయణకు ఫోన్ చేసి మరి సమస్యను తెలుసుకోగా అతనిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌కి తెలియజేసి గత ఆగస్టు నెలలో కూసుమంచికి ట్రాన్స్‌ఫర్ చేసిన ఆర్డర్స్‌ని పట్టుకొని రెండు నెలల తరువాత బుధవారం కూసుమంచి హాస్టల్‌లో జాయిన్ అవడానికి ఎస్సీడి డి. సత్యనారాయణ సహకారం ఏంటో అర్థం కావడం లేదన్నారు. వార్డెన్ శ్రీధర్‌పై అనేక ఆరోపణలు వస్తున్నా కూడా ఎస్సీ జిల్లా అధికారి సత్యనారాయణ కోడిపిల్ల పొదుగు వలె కాపాడడం వెనుక తమ తాపత్రయం ఏంటని వారిపై మండిపడ్డారు. తక్షణమే అనేక ఆరోపణలు ఎదుర్కొకుంటున్న శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారిపై ఉద్యమానికి వెనుకాడబోమని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ నగర కార్యదర్శులు లక్ష్మణ్, కరుణ్, నాయకులు శ్రీకాంత్, పృద్వీ, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉమ్మడి జిల్లా పాఠశాలల క్రీడా ఎంపికలు

**కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 1 – ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14, 17 బాలబాలికలు టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు ఈ నెల 3వ తేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో, అండర్ 17 బాలబాలికల క్రికెట్ ఎంపికలు జూనియర్ కళాశాల గ్రౌండ్ భద్రాచలంలో నిర్వహించనున్నారని డీఈవో వెంకటేశ్వరచారీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే ఆసక్తి గల అండర్ 14, అండర్ 17 క్రీడాకారులు 3వ తేదీన ఉదయం 9 గంటల్లోపు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో, అండర్ 17 క్రికెట్ బాలబాలికలు జూనియర్ కళాశాల మైదానం, భద్రాచలంలో హాజరు కావాలని కోరారు. ఈ పోటీల్లో పాల్గొనే అండర్ 17 క్రీడాకారులు ఈ విద్యా సంవత్సరం 6వ తరగతి నుంచి ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అర్హులు. వీరు 1.1.2007 తర్వాత జన్మించి ఉండవలెనని, 9,10వ తరగతిలో చదువుతున్న వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారా స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్సు తీసుకొని రావాలని చెప్పారు.

## ప్రియదర్శినిలో సైబర్ జాగృత దివస్ అవగాహన సదస్సు

**కొత్తగూడెం క్రైం, నవంబర్ 1 – ప్రభాతవార్త:**



స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని కాలేజీలో సైబర్ జాగృత దివస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఏ.కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ జితేందర్ పాల్గొని మాట్లాడుతూ... ఫెడెక్స్ సంస్థ నుంచి అని ఫోన్‌కాల్ వస్తుందని... మీ పేరిట ఓ పార్శిల్ వచ్చిందని... అందులో ఎండీఎంఏ వంటి నిషేదిత పదార్థాలు ఉన్నాయంటూ సదరు ఫోన్ చేసిన వ్యక్తి మిమ్మల్ని భయాందోళనకు గురి చేస్తాడు... ఈ లోగా మరొకరు లైన్‌లోకి వచ్చి ముంబై నార్కోటిక్ డివిజన్ అధికారులమని, ఐడెంటిటీ వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుందని నమ్మిస్తారు... అనంతరం స్టేట్‌మెంట్ ప్రూఫ్ చూపించడానికి స్కైప్ కాల్‌లో జాయిన్ కావాలని అంటారు... బ్యాంక్ స్టేట్‌మెంట్ కూడా అడిగి వెరిఫికేషన్ కోసం కొంత మొత్తంలో డబ్బులు పంపించాలని, తిరిగి ఈ మొత్తం రిఫండ్ అవుతుందని నమ్మించి మీ దగ్గర ఉన్న డబ్బులు అన్ని లాగేస్తారు... సైబర్ మోసగాళ్లు ప్రముఖ లోన్ సంస్థల పేర్లతో లోన్స్ ఇస్తాం అని చెప్పి మోసాలు చేస్తున్నారని అన్నారు. మీకు కూడా ఇలాంటి కాల్స్ వస్తే జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ నయీంపాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాశిమళ్ల రమేష్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు కూలీ వేతనం రూ.750 చెల్లించాలి

**చర్ల, ప్రభాతవార్త :**



రోజువారి వ్యవసాయ కూలీలకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమాన పనికి సమాన వేతనం రూ.750ను అమలు చేయాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజనల్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వ్యవాసయ రంగంలో రోజువారీ కూలీలను అతి తక్కువ రూ.300లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, సమయానికి మించి పని చేపిస్తున్నారని, ఇది భూస్వాములకు తగదని వారన్నారు. ఏజెన్సీలో భూ స్వాములు వందల ఎకరాలను ఆదివాసీల నుండి కౌలుకు తీసుకుని అదే ఆదివాసీలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, అతి తక్కువ కూలీ ఇస్తున్నారని, ఇది నిబ ంధనలకు విరుద్ధమని అన్నారు. సుప్రీంకోర్టు కూడా ఈ మధ్యకాలంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చినప్పటికి ఏజెన్సీలో ఏది అమలయ్యే పరిస్థితులు లేదని అన్నారు. తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీరు ఏదైతే ఉందో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, లేదా రోజుకు రూ.750లు కూలీని ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు చిరిగిడి నరేష్, భీమా, పాండు, సమ్మక్క, భద్రమ్మ, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

## -పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం 28వ డివిజన్ నందు కాంగ్రెస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో వలసలు బీఆర్ఎస్ లోకి చేరాయి. డివిజన్‌లోని ప్రకాష్ నగర్‌లో 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. అభివృద్ధి నిరోధకులను రానున్న ఎన్నికల్లో ఓడిస్తామని, బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం పార్టీలో చేరుతున్న వారు విద్యాసాగర్, పాషా, నరసింహాలు, మురళి, రమణ మేస్త్రి, అంజిబాబు, సుమన్, చిరంజీవి, నరసింహారావు, ఉపేందర్, ఉమా మహేష్, వెంకటేశ్వర్లు, వీరేష్, బిబ్లా, వెంకన్నలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కురాకుల నాగభూషణం, ఆర్‌జేసీ కృష్ణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, పగడాల నాగరాజు, కొప్పెర నరసింహారావు, దడాల రఘు, కోడి లింగయ్య, మెంతుల శ్రీశైలం, అమరగాని వెంకన్న గౌడ్, ధనాల కొండయ్య, యర్రా అప్పారావు, పాల డుగు పాపారావు, తోట వీరభద్రం పాల్గొన్నారు.



# గడపగడపకు కాంగ్రెస్ పాదయాత్ర ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండలం, గ్రామ పంచాయితీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రామాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆంజనేయ స్వామి వారకి ప్రత్యేక పూజలు నిర్వహించి, గడపగడపకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలకు తెలియపరిచారు. ఈ కారక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి జిల్లా కార్యదర్శి చల్లా వెంకట నారాయణ, సీనియర్ నాయకులు కణితి కృష్ణ పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు బర్ల నాగమణి, టౌన్ అధ్యక్షుడు మందా నాగరాజు, నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి మాజీ సర్పంచ్ పుట్టి కుమారి, బాదం రమేష్ రెడ్డి, మహిళ నాయకురాలు గొనె రేణుక భూక్యా సుగుణ, కర్రి కామేశ్వరి, పొలగొండ ప్రభాకర్, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# గులాబీమయంగా సత్యనారాయణపురం





## ఖమ్మం రూరల్ మండలంలో కందాళ ప్రచారం

## కిడ్డిబ్యాంక్‌లో డబ్బులు అందజేసిన చిన్నారి

**ఖమ్మం రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త**
ఖమ్మం రూరల్ మండలంలో బిఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని తాళ్లేసే తండా, చిన్నతండా, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీ, ఏదులాపురం, సత్యనారాయణపురంలలో కందాళ ప్రచారం సాగింది. ఆయా గ్రామాలన్నీ గులాబీమయంగా మారాయి. సత్యనారాయణపురం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన బిఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ ఈ గ్రామానికి శ్మశాన వాటిక, రేషన్ షాపు తదితర మీ కోరికలు నేరవేర్చాను, అందరి కోరిక మేరకు ఈ ఒక్కసారి ఆలోచించడి గత పాలకులకు, నాకు తేడా ఏంటో మీరే చూశారు. కాబట్టి అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గత ఎన్నికల్లో కూడా తనకు ఇదే ప్రదేశాల్లో అపూర్వ స్వాగతం పలికారని, ఈ ప్రేమాభిమానాలకు ఎల్లపుడు తాను బానిసనేనని అన్నారు. గత ఎన్నికల్లో గెలిపించిని మీ అందరి ఆశీర్వాదాలు తనపై ఉండాలని కోరారు.

**కిడ్డిబ్యాంక్ డబ్బులు అందజేసిన చిన్నారి**
ఏదులాపురం గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షులు కొనకాటి కరుణాకర్ కుమార్తె క్రీతికరెడ్డి తనురోజు వారీగా కిడ్డి బ్యాంకులో దాచుకున్న డబ్బులను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి నామినేషన్ ఖర్చుల నిమిత్తం అందజేసింది. తల్లిదండ్రుల నడవడికే పిల్లల భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని కందాళ అన్నారు. నాకు ఉన్న దాంట్లో ఎంతోమందికి సాయం చేస్తున్నాను, చిన్నారులు వారు దాచుకున్న డబ్బులు అందజేయడం సంతోషంగా ఉందని కందాళ చిన్నారిని అభినందించారు.

# మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

## -ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామపంచాయితీ పరిధిలోని గుట్ట లక్ష్మీపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతరావు పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలోనే పినపాక నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చెందిందని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. సీఎం కెసిఆర్‌కు మద్దతుగా ఉండి ఈనెల 30తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ ప్రజల సుభిక్షంగా ఉన్నారని ప్రత్యేక కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.




# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

## -బీఆర్ఎస్ 36వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆర్జేసీ కృష్ణ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఆపార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ కోరారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ నగరంలోని 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని గడప గడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దశాబ్ద కాలం ఉన్న ఖమ్మం ప్రస్తుత ఖమ్మం అభివృద్ధిలో పొంతనే లేదన్నారు. ఆనాడు మురికి కాల్వలు, కంకర తేలిన, రోడ్లు, దర్శన మిస్తే ఈనాడు సిసి రోడ్లు, డ్రైన్లు ఎల్ఈడీల వెలుగులతో తయారైందని తెలిపారు. దీంతో పాటు పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మరింత లబ్ధి చేకూరింది చెప్పారు. దీనికంతటికి స్థానిక ఎమ్మెల్యే పువ్వాడ అజయే కారణమని వివరించారు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే అజయ్‌ని గెలిపించాలని కోరారు. తద్వారా ఖమ్మం మరింత అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సెక్రెటరీ పిల్లుట కృష్ణ, మహిళా సెక్రెటరీ సట్టు గోపిక, పార్టీ నాయకులు సోమనబోయిన సత్యం, నేరెళ్ళ ఉపేందర్, శ్రీదేవీ, ప్రసన్న, తాళ్లూరి శైలజ, వెలిశాల అశ్వినీ, గంధం భవాని తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ గెలుపును కాంక్షిస్తూ విస్తృతప్రచారం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపే లక్ష్యంగా బుధవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లి కేసీఆర్ టవర్స్ డబుల్ బెడ్ రూమ్ నందు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖానాపురం హవేలీ డివిజన్‌ల ఇన్చార్జి, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కేసీఆర్ టవర్స్ బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి తమ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రహీం, శివ, సాదిక్, శైలజ, ఆశ, బూత్ కమిటీ సభ్యులు, కేసీఆర్ టవర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యం

**-కాంగ్రెస్‌వి అన్ని ఫేక్ హామీలే**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 1 :*

ప్రజా సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యం అని సీఎం కేసీఆర్ సారధ్యంలో అభివృద్ధి పినపాక నియోజకవర్గంలో అన్ని రంగాల్లో జరిగిందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ వివేకానంద నగర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం అని ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఎత్తుగడ



వేస్తుందన్నారు. అన్ని అబద్దాలు చెబుతూ 6 గ్యారంటీలంటూ మోసం చేస్తుందన్నారు. అన్ని ఫేక్ హామీలు అని కర్ణాటకలో ఇలాగే వారిని నమ్మి ప్రజలు మోసపోయారని ఇక్కడి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. తొలుత కాంగ్రెస్‌కు చెందిన 40 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరగా అందరికి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ మ్యానిఫెస్టోలో పెట్టాలి

**-మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు**

**పాయంకు ఐఎఫ్‌టీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 1 :*



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల క్రమబద్దీకరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టాలని కోరుతూ మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు బుధవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లుకు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు నాసర్ పాషా, మంగీలాల్, వీరాజు, వెంకటనర్సయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలసికట్టుగా కార్మికులు ముందుకు సాగాలి

**-ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 1 :*



అన్ని రంగాల్లోని కార్మికులు కలిసి కట్టుగా ముందుకు సాగాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీ నారాయణ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో బార్ షాప్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమం కోసం కార్మికులు ఐక్యంగా ఉంటూ ఆర్థిక నిధి సమకూర్చుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ, సీపీఐ అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో దుర్గాల సుధాకర్, అక్కి నర్సింహారావు, సతీష్, లక్ష్మన్, సాంబ, నర్సింహారావు, కొండయ్య, శ్రీను, తిరుమలరావు, రమేష్‌లు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మణుగూరు పీహెచ్‌సీ డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 1 :*

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం అశోక్‌నగర్ గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొని జ్వరపీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మణుగూరు పీహెచ్‌సీ నందు టీ-హబ్ ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగ్యానాయక్, రాంప్రసాద్, రమేష్, సుమా, రవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## దానధర్మట్రస్ట్ పూజాసామాగ్రి పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 1 :*



మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల్లో చుట్టుపక్కల సమీపంలోని దేవాలయాలకు దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం దూపదీప నైవేద్యం కోసం పూజా సామాగ్రి అందజేశారు. ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 2న పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమావేశం

**-ఏఆర్వో, మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 1 :*

పినపాక నియోజక వర్గం-110(ఎస్టీ)లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 2న ఉదయం 10:30 నిమిషాలకు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఏఆర్వో, మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి బుధవారం తెలిపారు. పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అన్ని గుర్తింపబడిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## 3న మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

*అశ్వాపురం,నవంబర్01,ప్రభాతవార్త.*



ఈ నెల 3న(రేపు)ఉదయం 11గంటలకు మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. మండలపరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ అమరవీరులకు నివాళి

*అశ్వాపురం,నవంబర్01,ప్రభాతవార్త.*



నవంబర్ ఒకటో తేదీనుండి తొమ్మిదో తేదీవరకు అమరవీరుల వర్ధంతిసభల సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్రకమిటి పిలుపుమేరకు బుధవారం మండలకేంద్రంలోని అమరవీరుల స్థూపంవద్ద బత్తుల వెంకన్న,సూర్యనారాయణ,బిజ్జ వెంకన్నకు నివాళులు అర్పించి సంతాప సూచికగా పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పార్టీ సబ్ డివిజన్ నాయకురాలు సున్నం భూలక్ష్మి,పెదగోని ఆదిలక్ష్మి మాట్లాడుతూ గోదావరిలో ప్రతిఘటన పోరాటంలో తొలి అమరులు బత్తుల వెంకన్న,సూర్యనారాయణ బిజ్జ వెంకన్న మొదలుకొని అనేకమంది భూమి భుక్తి విముక్తికోసం పోరాడి అమరులయ్యారని అన్నారు.నక్సల్బరీ పోరాటం మొదలుకొని శ్రీకాకుళం గిరిజనుల పోరాటం గోదావరిలోయ సాయుధ రైతాంగ పోరాటం వరకు ఎందరో అమరులు ఎర్ర జెండా కింద ప్రాణాలు వదిలారని,లక్షల ఎకరాల పోడుభూములను ఆదివాసీలకు పంచిపెట్టారని,దొరల గడీల పాలనకు వ్యతిరేకంగా రాచరిక రాజ్యహింసను ఎదుర్కొని ఎమర్జెన్సీ చీకట్లో బలైన అమరులు ఎందరోనని వారిని స్మరించుకునే అవసరం నేటి సమాజానికి ఎంతైనావుందని అన్నారు. పీఓడబ్ల్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కొండెం రాధ సహాయ కార్యదర్శి కనకాల ధనలక్ష్మి బుర్ర సంధ్య బండ్ల కమల రాపర్తి లక్ష్మి ఉపాధ్యక్షురాలు కుర్సం సుజాత కోశాధికారి కప్పల సూర్యకాంతం సభ్యులు కృపామణి తెల్లం బతుకమ్మ సోడె అచ్చమ్మ గలిగె నర్సమ్మ బర్ల పద్మ సాలోజి విజయలక్ష్మి పీవైఎల్ నాయకుడు సాధనపల్లి రవి పిడిఎస్‌యు నాయకుడు ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.

## 14 లోపు ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు చెల్లించండి

*పినపాక, నవంబర్ 01, ప్రభాతవార్త*

తెలంగాణలో మార్చి 2024లో జరగనున్న ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫీజులకు సంబంధించిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ఇంటర్ బోర్డు విడుదల చేసిందని పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ మొదటి, ద్వితయ సంవత్సరానికి చెందిన విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేవారు, హాజరు లేకుండా పరీక్ష రాసే ప్రయివేటు అభ్యర్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి షెడ్యూల్ విడుదల అయిందన్నారు. ఆర్ట్స్ విద్యార్థులు రూ.510, సైన్సు విద్యార్థులు రూ.680 ఈనెల 14 లోపు చెల్లించాలన్నారు. రూ.100 లేటు ఫీజుతో 23వ తేదీ వరకు, రూ.500 లేటు ఫీజుతో డిసెంబర్ 4వ తేదీ వరకురూ.1000 లేటు ఫీజుతో డిసెంబర్ 13వ తేదీ వరకు, రూ. 2000 లేటు ఫీజుతో డిసెంబర్ 20వ తేదీ వరకు సమయం ఉందన్నారు.

## వేటమార్గానా బయలుదేరిన వెంకటేశ్వరస్వామి



గార్ల, నవంబర్1 ప్రభాతవార్త: స్వయాన తిరుమల తిరుపతి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీవేటవేంకటేశ్వ రస్వామి పార్వేట ఉత్సవంలో భాగంగా బుధవారం సాయంత్రం అశ్వవాహనంపై వేటమార్గానా బయలుదేరారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామి బ్రహోత్స వాలలో భాగంగా స్వామివారి ఆలయంలో అర్చకులు స్వామివారికి ఉదయం 7గం.లకు ప్రాభోదకి, 8గం.లకు నిత్యహవనము, బలిహరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేటవేంకటేశ్వరస్వామిని పూలమాలలతో ఘనంగా అలంకరించి, ఆనవాయితీగా సాయంత్రం రంగురంగుల పూలతో అలంకరించిన అశ్వవాహంపై స్వామివారి అలంకరించి వేటమార్గంను కనుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతు మనల్ని కరుణించడానికి వేంకటాద్రి తిరుమల ఆనందనిలయం నుండి దిగివచ్చి గార్ల గ్రామంలోని రామాయణం వెంగళయ్య కోరిక మేరకు వారి వంశమునకు నిరంతరం సేవాభాగ్యం ప్రసాదించుటకు వారి అమ్మాయినే వివాహం చేసుకొని స్వయంభూగా ఇచ్చట వెలసినట్లు పురాణాల ఆధారంగా తెలుస్తుందని అన్నారు. రామాయణం వంశమునకు నిరంతర దర్శన, సేవాభాగ్యము ప్రసాదించి స్వయంభూగా వెలసి అర్చరూపంలో నిత్యపూజలందుకుంటున్నాడన్నారు. కలౌ వేంకటనాయక అని సూక్తి అనగా వేంకటేశ్వరుడే ప్రత్యక్ష దైవవం, వేంకటాద్రికి సమానమైనటువంటి పుణ్యతీర్థం విశ్వంలో ఎక్కడా లేదు అలాగే వేంకటేశునితో సమానమైన దేవుడు లేడని దాని అర్థమని తెలిపారు. శ్రీవారు స్వయాన వేటమార్గాన వచ్చి స్వయంభూగా వెలిసిన వేటవేంకటేశ్వర స్వామికి తెప్పోత్సవం మరుసటి రోజు ఆలయంలో గరుఢసేవలు నిర్వహించడం, పార్వేట ఉత్సవంలో భాగంగా స్వామివారిని అశ్వవాహనంపై వేటమార్గంలో బయలుదేరడం ఆనవాయితీ అన్నారు. అనంతరం ఆలయంలో రాత్రి గం.8.05 ని.లకు మమాపూర్ణాహుతి నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, వైస్‌చైర్మన్ బూడిద రాణి, ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గం మల్లం పరీక్షన్ నరేందర్, మేకల వెంకటేశ్వర్లు, వంశంపారంపర్య అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, మధుస్వామి, గోవిందుస్వామి, అచ్యుతానందస్వామి, భక్తులు కోటవంశస్తులు కోట పాపారావు, భక్తులు తదితరులున్నారు.

## హంసవాహన సేవలో శ్రీవేటవేంకటేశ్వర స్వామి



గార్ల, నవంబర్1 ప్రభాతవార్త: మండల పరిధి మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీపురం దేవాలయంలో మంగళవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామికి హంసవాహన సేవ వైభవంగా నిర్వహించారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వస్వామి బ్రహోత్సవాలలో ఆలయంలో తెప్పోత్సవం అనంతరం హంసవాహన సేవా నిర్వహించడం ప్రతియేటా ఆనవాయితీగా వస్తుంది. వంశపారంపర్య అర్చకులు స్వామివారి ఆలయంలో రాత్రి 7గం.లకు వేద మంత్రోత్సరణలతో నిత్యహవనము, బలిహరణము నిర్వహించారు. రాత్రి గం. 8.05ని.లకు అంగరంగ వైభవంగా అలంకరిం చిన ప్రత్యేక హంసరథంపై స్వామి అమ్మవారలను అలంకరించారు. దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, సభ్యులు పరీక్షన్‌నరేందర్, మేకల వెంకటేశ్వర్లు, భక్తులు టిటిడి ప్రచారమండలి కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, భూక్య రాములు నాయక్,లు స్వామివారికి హరతీఇచ్చి గోవిందా నామస్మరణ చేస్తు హంసరథాన్ని ప్రారంభించారు. వేదమంత్రాల ఉచ్చరణ, సన్నాయి, మేళతాళాలతో ఆలయం చుట్టు ఏడుకొండలవాడ వేంకటరమణ గోవిందా.. గోవిందా.. నామస్మరణాలతో కనులపండువగా నిర్వహించారు. అనంతరం అర్చకులు సదస్యం, తీర్ధప్రసాదగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, మధుస్వామి, గోవిందుస్వామి, అచ్యుత్‌తానందస్వామి, భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్, కోట పాపారావు, పాల్గొన్నారు.

## శ్రీవారి గరుఢసేవలో కవి అరుణ్‌గౌడ్ దంపతులు



గార్ల, నవంబర్1 ప్రభాతవార్త: ఏడుకొండల వేంకటేశ్వర స్వామి వేటమార్గానా వచ్చి మండల పరిధి మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామి గరుఢ సేవలో గార్ల నివాసి, విశ్రాంత గెజిటెడ్ అధికారి, స్వయాన స్వామివారి పాటలు రాసి సమర్పించిన కవి బూడిద అరుణ్‌గౌడ్, సతిమణి ఆలయ వైస్‌చైర్మన్ రాణి దంపతులు గరుఢ సేవలు భక్తిగా జరిపించారు. తెప్పోత్సవం నిర్వహించిన మరుసటి రోజు గరుఢ సేవలు నిర్వహించడం ఆనవాయితీ. శ్రీదేవి భూదేవి సమేత వేటవేంకటేశ్వరస్వామిని దర్శించుకొని పసుపు కుంకుమలు, తులసీ, పూలమాలలు, పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని గరుఢ వాహనంపై స్వామివారికి సేవచేసుకోవడం పుర్వజన్మ సుకృతమని, స్వామివారికి పాటలు రచించిడం ఆ అదృష్టభాగ్యం కలిగించినందుకు స్వామివారికి జీవితకాలంలో సేవచేసుకునే భాగ్యం కల్గించాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి సభ్యులు, అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, మధుస్వామి, గోవిందుస్వామి, అచ్యుతానందా స్వామి, భక్తులు కోట పాపారావు, తదితరులున్నారు.

## అమరుల ఆశయాల సాధనకోసం కృషి చేయాలి

గార్ల, నవంబర్1 ప్రభాతవార్త: భూమి, భుక్తికోసం, పీడితప్రజల విముక్తి, కార్మిక హక్కుల, సామ్యవాద స్థాపన లక్ష్యంలో చేసిన పోరాటాలలో అమరులైన త్యాగాలు గుర్తుచేసుకుంటు వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు అన్నారు. అమరవీరుల వారోత్సవాలలో పోచారం గ్రామంలో ఎస్‌కె బాబు సంస్మరణ సభలు నిర్వహించారు. ఉద్యమ త్యాగాలతో భారత కమ్యూనిస్టు పార్టీ పుణీతమైందన్నారు. తెలంగాణ సాయుధపోరాటాల్లో వేలమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని తెలిపారు. నేడు మనదేశం పెట్టుబడిదారి దేశంగా మారిందని, రాజ్యం కార్పోరేటీకరణ జంటగా నడుస్తుందని ఆరోపించారు. మతాన్ని రెచ్చగొట్టి ఉన్మాదాన్ని చిమ్ముతున్నదని ఆర్థిక విధానాలను అమలు చేయడంలో అన్నిపార్టీల తీరు మారలేదన్నారు. దేశంలో ఉన్న తీరును బట్టి ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడం ఎంతైనా అవసరం ఉందని, అమరుల త్యాగాలను గుర్తుకు చేసుకుంటు వారి ఆశయాల భాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డివిజన్, మండల నాయకులు మట్టపల్లి వీరభద్రం, సూత్రపు మనోహర్, మంగిలాల్, మాన్యా, వి.సక్రు, సరయ్యా, వీరన్న, లక్ష్మణ్, మాధవరావు, కిషన్, నభి, జన్నయ్యా, రఫి, తదితరులున్నారు.

అమరులకు ఘననివాలి: మద్దివంచ గ్రామంలో సర్పంచ్ కుషిని బాబురావు పార్టీజెండాను ఎగురవేసి అమరులకు నివాళ్ళు అర్పించారు. అమరుల ఆశయాలను నెరవేర్చిననాడే వారికి మనమిచ్చే ఘనమైననివాలి అని ఆయన అన్నారు. గౌనిభద్రయ్యా, గౌనిమల్లేశం, చిర్రపండరీ, మైబోల్లి బోలేసా, చంద్రయ్యా, వెంకన్న, తదితరులున్నారు.

## మోసపూరిత హామీలిస్తున్న బిఆర్ఎస్‌ను ఓడించాలి




కురవి, నవంబర్01, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యార్థులను, యువతను మోసం చేసి మోసపూరిత హామిలతో ఎన్నికల్లోకి వస్తున్న బిఆర్ఎస్‌నుఓడించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 4500కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు ఉన్నా విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చినఎమ్మెల్యే దానిని పూర్తిగా మరిచారన్నారు. నియోజకవర్గంలో అనేక పాఠశాలలు శిథిలావస్థలో ఉన్న వాటి గురించి కనీసం పట్టించుకోలేదన్నారు. ఏది ఏమైనా నియోజకవర్గం విద్యాపరంగా వెనుకబడడానికికారణమైన స్థానిక ఎమ్మెల్యేను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధసిరి జ్యోతిబసు, వీరెందర్,నాయకులు ప్రవీణ్, గణేష్, మానస, వాసు, గౌతమ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## కేసీఆర్‌క స్వాగతం పలికిన దిండిగాల



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఉద్యమకారుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ సీఎంకు కేసీఆర్‌కు శాలువాకప్పి పుష్పగుచ్ఛంతో హెలీప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన కేసీఆర్‌కు ఎమ్మెల్యేతో పాటు నాయకులు మంత్రులు, ఎంపీలు ఘనస్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో సీఎం కేసీఆర్ సభా ప్రాంగణంనకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నేపథ్యంలో సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఇల్లెందు, గార్ల, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లి మండలాల నుంచి వేలాదిగా జనం కదలిరావడంతో సభాప్రాంగణం మొత్తం జనసంద్రోహంగా మారిందనే చెప్పొచ్చు. వివిధ మండలాల నుంచి ప్రజల రాక సందర్భంగా వాహనాలతో పట్టణంలోని కరెంట్ ఆఫీస్ నుంచి మోదుగుల గూడెం వరకు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సభాప్రాంగణానికి రెండు కిలోమీటర్ల దూరం నుంచే పార్కింగ్‌లను ఏర్పాటు చేసి వాహనాలను నిలవరించడంతో కాస్త ఇబ్బందులు తొలిగాయనే చెప్పొచ్చు. సభ ముగిసిన సమయంలోనూ ఎటువంటి ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వినిత్‌తోపాటు ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, సీఐ కరుణాకర్‌లు బందోబస్తును పర్యవేక్షించారు.

## జిల్లా పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ అమలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్‌లు, సభలు,సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా,ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్‌పి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## గెలిపించండి మరింత అభివృద్ధి చేస్తా

**- వివిధ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి గంగుల**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రజల ఆశీర్వాద బలమే నాకు కొండత బలమని, నన్ను మరోసారి ఆశీర్వదించి, గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీ పార్టీలని, ఆ పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణ మరోసారి గుడ్డిదీపం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా ప్లంబర్ అసోసియేషన్, ఫోర్ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళానాలను నిర్వహించారు. హాజరైన మంత్రి గంగుల కమలాకర్, ప్లంబర్స్, ఫోర్ వీలర్స్, మెకానిక్స్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలు కట్టిబెట్టిన కరీంనగర్ ప్రజలకు మంత్రి గంగుల కృతజ్ఞతలు తెలిపారు. హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టిన మీరుణం తీర్చుకునేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. తెచ్చుకున్న తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో దూసుకుపోతుందని, అభివృద్ధి చెందుతున్న తెలంగాణను మరోసారి దొంగల పాలు చేయొద్దని కోరారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్‌లతో ఇక్కడి యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. మన ముత్తాతలు చేసిన తప్పుకు 50 సంవత్సరాలుగా దరిద్ర్యాన్ని చూశామని, ఇప్పుడు మనం తప్పు చేస్తే మరో 50 సంవత్సరాలు మన భవిష్యత్ తరాలు దరిద్రాన్ని చూసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన శ్రేణులు



**కామేపల్లి,నవంబర్ 1, ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల నుండి బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, మహిళలు, యువజనులు , రైతులు ఇల్లందు పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరైన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్లారు. పార్టీ మండల నాయకులు అజ్మీర బన్సీలాల్, భూక్య హేమ్లా నాయక్ సారధ్యంలో సుమారు 400 మంది గులాబి దుస్తులు ధరించి, టోపీలు, జెండాలు, బ్యానర్లతో గ్రామ పురవీధుల్లో హరిప్రియ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద పెట్ట నినాదాలు చేస్తూ వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బన్సీలాల్, హేమ్లా నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ విజయ డంకాను మోగించడం తధ్యమన్నారు. అభివృద్ధి ప్రదాత కెసిఆర్ హ్యాట్రిక్ సీఎంగా చరిత్రలో నిలవడం ఖాయమన్నారు. సీఎం ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహంతో పాటు ఉత్తేజం నెలకొంది అన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు పిలుపు మేరకు ప్రజా ఆశీర్వాద సభకు తరలి వెళ్లిన వారిలో పార్టీ నాయకులు దూదిపాల హనుమంతు, భూక్య నంద, భూక్య శ్రీను, వాంకుడోత్ నాగేష్, గుగులోత్ సుధాకర్ సోషల్ మీడియాకు చెందిన బానోత్ బావ్ సింగ్, వాంకుడోత్ నరేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే రైతు ప్రజాసంక్షేమం

### -ఇల్లెందులపాడులో కాంగ్రెస్ ప్రచారంలో 'నందిని'



**మధిర,నవంబర్1ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం,ప్రజల సంక్షేమం సాధ్యమని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కి మద్దతుగా నిలవాలని సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని కోరారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో ఆమె పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వచ్చిందని, ఇవే పార్టీ గెలుపుకు అస్త్రాలుగా మారనున్నాయని నందిని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయకపోగా, ప్రజలను మభ్యపెడుతూ మరోసారి అధికారంలోకి రావాలన్న ఆలోచన చేస్తున్నదని దీనిని ప్రజలు గుర్తించాలన్నారు. దేశానికి రాష్ట్రానికి దిశానిర్ధేశనం చేసిన కాంగ్రెస్‌పార్టీ ఇందిరమ్మరాజ్యాన్ని తీసుకువచ్చేందుకు ప్రజల ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రప్రజలకు కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు భరోసానిచ్చేవిగా ఉన్నాయన్నారు. భట్టివిక్రమార్క గెలుపుతో మధిర ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని అన్నారు. కార్యక్రమాలలో పార్టీ ముఖ్య నాయకులు,సూరంశెట్టికిశోర్,పాటిబండ్లసత్యంబాబు,రమణ,మొండితోకసుధాకర్,నాగార్జున,కోనధనికుమార్,పారుపల్లివిజయ్,నిడమానూరివంశీ,తూమాటినవీన్,మహిళానాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన సున్నం నాగమణి



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పర్స రాంబాబును టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయంలో ఆయనను కలుసుకున్న నాగమణి పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, కొప్పుల శ్రీను, ఉప్పల రాజశేఖర్, చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం



**దమ్మపేట, నవంబర్ 1 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మల్కారం పంచాయతీలోని గుత్తవారిగూడెం గ్రామంలో బుధవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నయకులు ప్రత్యేక సమావేశమయ్యారు. మాజీ మంత్రి తుమ్మల, మాజీ ఎంపి పొంగులేటి, భట్టి విర్కమార్క వర్గీయులు అందరూ సమావశంలో పాల్గొన్నారు. ఈ సమావేశ మ్యు ఉద్దేశంను నాయకులు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అదిష్టానం అశ్వారావుపేట నియోజకవర్గ టికెట్ ఎవరికి ఇచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఎవరూ వర్గాలుగా విభజించవద్దన్నారు. అందరూ ఒకతాటిపై నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, కూకలకుంట నాగబాబు, చీకటి శ్రీనివాసరావు, కుంట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండల ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం ప్రాణత్యాగం చేసిన పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం స్థానిక భద్రాచలం రోడ్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రరాష్ట్రం కోసం, తెలుగు జాతి ఐక్యత కోసం పోరాడిన మహానుభావుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరూ తమవంతు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరావు, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, కలకోటి లక్ష్మినారాయణ, ముత్తా సుమాకర్, కంచర్ల రామారావు, పోలేపల్లి శ్రీనివాసరావు, రామచంద్రరావు, నాగబాబు, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**మహబూబాబాద్, నవంబర్01, ప్రభాతవార్త**

మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి భారీ ఎత్తున కాంగ్రెస్‌లోచేరగా బుధవారం డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నంశ్రీకాంత్‌రెడ్డిల సమక్షంలో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పాలనపై విసుగుచెందిన మేము కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకైకృషిచేస్తామన్నారు. ఈ కాంగ్రెస్‌లో చేరిన వారిలో చిట్టోజు రవీంద్రచారి, నిమ్మ నర్సమ్మ, నర్సింహారెడ్డి, సహదేవ్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్య, కృష్ణ, యాదగిరి, సురేష్, ఐలు,అశోక్, శివ, చందు, ఉపేందర్, బాలాజీ, రాంకోటి, రాము, బాలు, మను, కిషన్, సాగర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శనచారి, రామ్మోహన్‌రెడ్డి, లింగస్వామి, రవి, పాపాచారి, కార్తీక్, శరత్, అశోక్, శ్రీను, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ లోకి చేరిన యువకులు



**దమ్మపేట రూరల్,నవంబర్ 01 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని అర్బన్‌కాలనీ, మల్లారం కాలనీ నుండి షుమారుగా 20 కుటుంబాల యువకులు బుధవారం బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకొని ఆ పార్టీలో చేరారు. దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావుల సమక్షంలో స్థానిక అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాటాల్డఉతూ వచ్చే ఎన్నికలలో తప్పనిసరిగ్గా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకే యువత బిఆర్ఎస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వం కూడా యువతకు ప్రాధాన్యత ఇస్తుందని,అన్నిరంగాలలో యువతకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో మరికొంతమంది బిఆర్ఎస్ లోకి రావడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, కోపరేటివ్ డైరెక్టర్ చిన్నశెట్టి సత్యనారాయణ,అబ్దుల్ జిన్నా తదితరులు ఉన్నారు.

## వైభవంగా ముత్యాలమ్మతల్లి ద్వితీయ వార్షికోత్సవం



**దమ్మపేట రూరల్,నవంబర్ 01 ప్రభాతవార్త :**

మండల శివారు ప్రాంతంలోని అచ్యుతాపురం, భీమునిగూడెం రహదారి మధ్యలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ ధర్మకర్తలు ఇనుగంటి హరిబాబు,అల్లాడ నరసింహారావు ,గ్రామస్థుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు ,అభిషేకాలతో ఆ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడింది. ముక్యఅతిధులుగా దమ్మపేట వైసన యంపిపి దారా మల్లికార్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం గ్రామపెద్దల సహకారంతో లోకకళ్యానార్ధం కార్తీక మాస ప్రారంభంలో ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తుందని ధర్మకర్తలు తెలిపారు. రైతులు, గ్రామస్థులు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుతూ పరిసర గ్రామస్థులందరూ వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని, జంతుబలి ని నిషేదించామని తెలిపారు.

## 50 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మండలానికి చెందిన 50 కుటుంబాల వారు బుధవారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని జమ్మిగూడెం గ్రామానికి చెందిన 16 కుటుంబాలు, అశ్వారావుపేట టౌన్‌కు చెందిన 44 కుటుంబాల వారు ఎమ్మెల్యే స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెం వెళ్ళి పార్టీలో చేరడం జరిగింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే మెచ్చా వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. మా భవిష్యత్ కోసం తాము ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, అశ్వారావుపేట టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, రాజమోహన్‌రెడ్డి, వెంకన్నబాబు, మోహన్‌రెడ్డి, చంద్రమోహన్, మోటూరి మోహన్, దేరంగుల శ్రీను, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ ఉన్నా అందుకోలేని కాంగ్రెస్

## -డోలాయమానంలో కాంగ్రెస్ శ్రేణులు - ప్రచారంలో ముందంజలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి

**కారేపల్లి,నవంబర్ 1, ప్రభాతవార్త :**
వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల సింగరేణి మండలంలో బి ఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ ప్రచారంలో ముందంజలో ఉన్నారు గత కొన్ని రోజులుగా మండల టిఆర్ఎస్ కమిటి ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృతంగా నేతలు పర్యటిస్తూ గడపగడపకు పార్టీ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నారు కాగా మండల కాంగ్రెస్లో వర్గాల నేతలు ఎటు తేల్చుకోలేని స్థితిలో డోలాయమానంలో ఉండిపోయారు వివిధ గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల మంచి ఆదరణ ఉన్న అందుకోలేని స్థితిలో కాంగ్రెస్ ఉందనేది స్పష్టమవుతుంది వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీపడే పలువురు ఇటీవల కాలంలో విస్తృతంగా పర్యటించడంతోపాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను పోటి అభ్యర్దుల ముఖచిత్రాలతో ప్రచారం నిర్వహించారు అయితే గత కొన్ని రోజులుగా వైరా అసెంబ్లీ లో కాంగ్రెస్ పార్టీతో కుదుర్చుకున్న పొత్తుల కలయికలో సిపిఎం అభ్యర్థి రంగంలో ఉంటాడని తేలడంతో కాంగ్రెస్ వర్గీయులు ఎటూ తేల్చుకొని స్థితిలో ఉండిపోయారు కాగా రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోటీలో ఉంటాడని ప్రచారం జరుగుతుండడంతో మండల కాంగ్రెస్లో అన్ని వర్గాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఐక్యంగా అభ్యర్థి విజయానికి పూర్తి సహకారం అందిస్తామని సమాలోయనలు జరుపుతున్నారు ఇకపోతే మండల బిజెపి పరిస్థితి వైరా నియోజకవర్గ అభ్యర్థి ఎంపిక విషయంలో ఎటు తేలకపోవడంతో గ్రామపంచాయతీలో పార్టీ ప్రచారాలే ప్రారంభం కాలేదు బిజెపి నాయకుల్లో సైతం నిస్తేజంగా ఉండిపోతున్నారు వైరా నియోజకవర్గంలో సింగరేణి మండలం కీలకం కాండంతో అన్ని పార్టీలు ఓటర్లను తమ వైపు మళ్లించుకునే క్రమంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాగా సింగరేణి మండలంలో 44201 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 21217 మంది ఓటర్లు కాగా స్త్రీలు 22 వేల 381 మంది ముగ్గురు ట్రాంజెండర్లు ఉన్నారు వైరా నిమోజకవర్గ అభ్యర్థి గెలుపు ఓటములను నిర్ణయించే క్రమంలో మండల ఓటర్లు కీలక పాత్ర వహించనున్నారు.

# బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



**వైరా,నవంబర్01,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ఆధ్వరనయంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని బూత్ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గాంధిచౌక్‌లో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఖమ్మం జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్‌లోని బడుగు, బలహీన వార్గలు ప్రజలకు సముచిత న్యాయం జరిగిందని, రాష్ట్రం ఆవిర్భావం తర్వాత సిఎం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, ప్రతి ఇంటికి పథకాలు అందాయని తెలిపారు. నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకునే అభ్యర్థి బానోతు మదదనలాల్‌ను ఈ నెల30న కారు గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇంటింటా ప్రచారం 202,203 బూత్‌లలో నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు అండ గులాబి జెండా అని, కళ్యాణదీక్ష పథకం చేపట్టి మహిళల అభిమానం పొందిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని వారు అన్నారు. నిరుపేదలకు రూ.5లక్షల భీమాను ప్రతి కుటుంబానికి అమలు చేస్తామని తెలిపారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి మహిళలకు రూ.3వేలు గౌరవ భృతి, తెల్లకార్డు కలిగిన ప్రతిఒక్కరికి సన్నబియ్యం రూ.400లు గ్యాస్ అందిస్తుందని అన్నారు. ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రతిఒక్కరూ ఓటుకు నువ్వే నేర్చుకొని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్‌లాల్‌ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు మేదరమెట్ల శ్రీనివాసరావు, కొల్లా రాంబాబు, మిట్టపల్లి కిరణ్, కట్టా నాగేశ్వరరావు, తోట నాగేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, లగడపాటి ప్రభాకర్, వనమా మల్లికార్జున్‌రావు, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, కొణతాలపల్లి సుబ్బారావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, ఏలూరి నర్సింహారావు, బీబా, రెడ్డి, మిట్టపల్లి కిరణ్, అనుమోలు సైదులు, మన్నేపల్లి శ్రీనివాసరావు, వల్లెపు రాము, మంచిగంటి అప్పారావు, మేదూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక ఘటనను ఖండించిన జెడ్పిటిసి పోట్ల



**కొణిజర్ల,నవంబర్01,ప్రభాతవార్త:**
దుబ్బాక బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తా ప్రభాకర్‌రెడ్డి మీద జరిగిన దాడి కుట్రపూరిత చర్య అని జెడ్పిటిసి పోట్ల కవిత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలని ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలకు పాల్పడుతుందని, ప్రజల మనస్సు గెలుచుకోలేక ఇలాంటి పలికిమాలిన పనులు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా కూడా మూడోసారి పార్టీ గెలవడంతో పాటు కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరుగుతుందని, ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు గెలుపొందుతుందని,వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అత్యధిక మెజారిటీతో గెలుపొందుతామని, హత్యా రాజకీయాలు చేసే పార్టీలను ప్రజలు ఎండగొట్టే రోజులు దగ్గరపడ్డాయని, ఇప్పటికైనా ఇలాంటి కుట్ర రాజకీయాలు మానుకోవాలని, ప్రజల బ్రతుకులతో ఆడుకోవద్దని, ప్రజల మన్ననలను పొందే పనులు మానరతమే చేయాలని హితవు పలికారు.

# ఠాగూర్ విద్యాసంస్థలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు




**వైరా,నవంబర్01,ప్రభాతవార్త:**
స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలైన డిగ్రీ కళాశాల, క్రాంతి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ అధ్యక్షతన బుధవారం సైబర్ క్రైమ్ సమాచార అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా క్రైమ్ డిపార్ట్‌మెంట్ ఏసిపి మాట్లాడుతూ నెట్ కనెక్షన్ ద్వారా మాత్రమే ఈ నేరాలకు పాల్పడడం జరుగుతుందని, ఫేస్‌బుక్, వాట్సాప్, డెస్క్‌టాప్, ఇన్‌స్ట్రాగ్రామ్, మెసెంజర్, స్నాప్‌చాట్ మొదలైన విభాగాల నుండి విభిన్న పద్ధతుల ద్వారా నేరాలకు పాల్పడుతున్నారని వివరించారు. వీటిపట్ల వినయోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రైమ్ డిపార్ట్‌మెంట్ సిఐ నర్సింహారావు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలకు 1930 నెంబర్‌కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని, అదేవిదంగా సిఆర్ఐఎంఈ.జీవోవి.ఇన్ ద్వారా సమాచారం ఏటిఎం కార్డు నెంబర్ చెప్పడం ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని, అవసరమైన లింక్స్ ఓపెన్ చేయడం ద్వారా డబ్బులు పోగొట్టుకుంటున్నారని వీటి పట్ల మొబైల్ ఫోన్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిపార్ట్‌మెంట్ ఎస్సై రంజిత్, ఏఎస్ఐ వెంకటనారాయణ, బాల్య, సిహెచ్.కృష్ణారావు, లింగారావు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు



**కారేపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో గల సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప మాలదారుల మండల దీక్షలో భాగంగా బుధవారం పూజా కార్యక్రమాలు వేద పండితులు నాగసాయి శర్మ, సురేష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల దీక్షలో తొలి బుధవారం అవటంతో అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతి అయినా అభిషేకాలను కన్నుల పండుగగా జరిపారు. పండ్ల రసాలు, పసుపు, కుంకుమ, విభూదితో అభిషేకం చేశారు. అయ్యప్ప స్వామి భజనలు, కీర్తనలతో అయ్యప్ప పీఠం సందడిగా మారింది. గురు స్వాములు పాలక సారయ్య, గుగులోతు రాందాస్, తేజావత్ శంకర్, కేతుమల్ల శ్రీను, సంగు సాయి, పాలిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింట ప్రచారం



**కారేపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మొట్లగూడెం పంచాయితీ లో బుధవారం బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఉన్నం వీరేం దర్, నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లా రావు, సర్పంచ్‌లు బాణోత్ కుమార్, మాలోత్ కిషోర్, ఈదర కోటేశ్వరావు, దమ్మలపాటి ప్రసాద్, స్థానిక నాయకులు శంకరన్న,రాము, సాగబోయిన సతీష్, అర్జున్, బూత్ కమిటి సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు.

## స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**కొణిజర్ల,నవంబర్01,ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేందుకు గాను ఈ నెల3వ తేదీన కొణిజర్ల మండలంలోని ఎంపిక చేయబడిన 23 ప్రభుత్వ, 6 ప్రైవేటు, మొత్తం 29 పాఠశాలల్లో మూడో తరగతి, 6వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహించడం జరుగుతుందని స్థానిక కొణిజర్ల మండల విద్యాశాఖ అధికారి మోదుగు శాంసన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఆయా తరగతులు వారీగా మూడో తరగతిలో 367 మంది విద్యార్థులు, 6వ తరగతిలో 379 మంది విద్యార్థులు ఉండగా 9వ తరగతిలో 384 మంది విద్యార్థులు ఉన్నారని, మొత్తం 1130 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, పరీక్షల నిర్వహణకు 46మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లను నియమించడం జరిగిందని, పరీక్ష నిర్వహించే విధానమునకు సంబంధించి నేడు ఎంపిక చేయబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష నిర్వహణకు నియమించబడిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిజర్ల నందు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపి పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలను భద్రపరచడం జరిగిందని, 3వ తేదీన పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, ఎంపిక చేయబడిన విద్యార్థులందరూ పాఠశాలకు హాజరగునట్లు కృషి చేయాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించానని, పరీక్ష నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి మోదుగు శాంసన్, మండల నోడల్ అధికారి డి.అబ్రహం తెలిపారు.

# వెయ్యి కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా: సండ్ర



కల్లూరు, నవంబర్ 01, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గాన్ని రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశానని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కల్లూరులో బుధవారం నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ తన ఎమ్మెల్యే కాలంలో సిసీ, బిటి రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, సాగు, తాగు నీరు ప్రాజెక్టులు, దళితబంధు అభివృద్ధికి కృషి చేశానన్నారు. మళ్ళీ అధికారం ఇస్తే నియోజకవర్గంలో దళితబంధు 30 వేల మందికి అందిస్తానని పేర్కొన్నారు. సాధారణ కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు వచ్చి ఒక సేవకుడిగా ప్రజల మధ్యఉండి, అనేకమైన సేవా పథకలను సేవలను అందించి నా ఘనత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తనకు దక్కిందన్నారు. పంటలను రక్షించేందుకు డ్యాంలో నీళ్ళు లేకపోయినా రెండు సార్లు గోదావరి జలాలను పాలేరులో నింపి ప్రస్తుతం సాగర్ నీటిని ప్రజలకు అందిస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో మళ్ళీ గెలిపించాలని ప్రజలను కోరుతూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గెలుపునకు ప్రజా ఆశీర్వాద సభ నాంది



కామేపల్లి,నవంబర్ 1, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ గెలుపుకు ఇల్లందు పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ నాంధి పలుకుతుందని రైతు సమన్వయ సమితి కామేపల్లి మండల అధ్యక్షులు జిల్లా బీఆర్ఎస్ నాయకులు అంతోటి అచ్చయ్య బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పెద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పిలుపుమేరకు ఆశీర్వాద సభకు కామేపల్లి మండలం నుండి కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆశీర్వాద సభకు వారు తరలివెళ్ళారు. సభ అనంతరం కామేపల్లిలో అచ్చయ్య మాట్లాడుతూ.... తెలంగాన ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మరలా గెలుపుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో మండలంలో చారిత్రాత్మక అభివృద్ధి జరిగిందన్నారు. సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కన్నమాల రాంబాబు, గండమాల చంద్రరావు, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, జల్లి రాములు, ఆరుధ్ర బ్రహ్మం, గంట సంపత్, ముప్పాల రాము, చిప్పలపల్లి పుల్లయ్య, ఏనూటి రామనర్సయ్య, అజ్మీర కుమార్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# - ఖమ్మం కీర్తి ప్రతిష్టను నిలబెడతా

ప్రభాతవార్త ఖమ్మం నవంబర్ 01 :

యావత్తు తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం కీర్తి ప్రతిష్టను నిలబెడతానని ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి 10వ డివిజన్ ఆత్మీయసమ్మేళనం చైతన్యనగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఖమ్మం అభివృద్ధికి పాటుపడ్డానని ఏ చెట్టుని పుట్టని అడిగినా కనిపిస్తుందన్నారు. రహదారులు మౌలికవసతులు కల్పించి ఆధునిక ఖమ్మంగా ప్రగతికి బాటలు





వేయిస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతనే అభివృద్ధి సాధ్యమని తద్వారా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఆదేశాల మేరకు ఖమ్మంలో పోటీచేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ 5ఏళ్ల పాలనలో అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు, దందాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని విమర్శించారు. పాలేరు నుంచి పర్ణశాల వరకు ఊహించిన దానికన్న అభివృద్ధి జరిగిందని వివరించారు. నాటి తుమ్మల నేటి తుమ్మలకు చాలా వ్యత్యాసం ఉందని తన దృష్టి అంతా అభివృద్ధి వైపే తప్ప మరోవైపు ఉండదని అన్నారు. రాజకీయాల్లో చాతనైన మేరకు ప్రజలకు సేవ చేసి వారి మనసు దోచుకోవాలి తప్ప పంచాయితీలు పెట్టి పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగే విధానం రాజకీయ నాయకుని లక్షణం కాదన్నారు. తాను పాలేరు నియోజకవర్గం నుండి పోటీచేయాలనే పట్టుదల ఉన్నప్పటికి పార్టీ అధిష్ఠానం మేరకు ఖమ్మంలో మీ ముందుకు వచ్చి నిలబడి ఓట్లు అడుగుతున్నానని ప్రతిఒక్కరు సహకరించి అఖండ విజయం చేకూరిస్తే మీకు అండగా ఉంటానని తెలిపారు.సభా వేదిక మీద నుంచి తుమ్మల ఖమ్మం అభివృద్ధి పై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. తొలుత మహిళలు మంగళహారతులతో భారీ ఎత్తున తరలివచ్చి తుమ్మలను సభావేదిక వద్దకు తోడ్కొని వెళ్లి పెద్ద ఎత్తున ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చావా మాధురినారాయణరావు,కమర్తపు మురళి, రావూరి సైదుబాబుకరుణ, మహ్మద్ జావీద్,



బాలసాని లక్ష్మీనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పుచ్చకాయల వీరభద్రం, బేబి, తార, పద్మజారెడ్డి, తుంపాల కృష్ణమోహన్ , మానుకొండ రాదాకిశోర్,మాదిరాజు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ

మరిపెడ, నవంబర్01, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఈ నెల 4న జరుగనున్న విశ్వరూప మహాసభకు సంబందించిన గోడపత్రికలను బుధవారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో ఇరుగు రవిఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సభకు మంద కృష్ణ మాదిగహాజరవుతున్నారని మాదిగలు పెద్దసంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాగంటి రమేష్, తప్పెట్ల ఉపేందర్, సురేష్, మట్టె ఉపేందర్, వీరబాబు, వెంకన్న,బాబు, యాసిన్, శివరామకృష్ణ, గణేష్, పార్ధు, శ్రీను, మధు పాల్గొన్నారు.






## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను అరికట్టాలి



తల్లాడ, నవంబర్ 01, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమెరికా సామ్రాజ్యవాద ముసుగులో ఇజ్రాయిల్ పాలస్తీనాపై విచక్షణారహితంగా చేస్తున్న దాడులను అరికట్టాలని కోరుతూ బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ దాడులలో గాజా తీవ్రంగా దెబ్బతిందని మూడు వేల మంది చిన్నారులతో సహా ఎనిమిది వేల మంది మరణించారని, 10 వేల మందికిపైగా గాయపడ్డారని, ఐక్యరాజ్యసమితి దాడులను ఆపాలని సూచించిన అమెరికా సామ్రాజ్యవాదం సాగిస్తున్న హింసాకాండలో భాగంగా ఇజ్రాయిల్ పాలస్తీనా (గాజా)పై దాడులు జరిపి వేలాదిమంది చనిపోవడానికి, గాయపడటానికి కారకులయ్యారని, వెంటనే ప్రపంచ దేశాలన్ని ముక్తకంఠంతో ఈ దాడులను ఖండించి, శాంతిని నెలకొల్పాలని, బాధితులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## 13,14తేదీల్లో మధిర బాలోత్సవ్

-బ్రోచర్‌లను విడుదల చేసిన నిర్వాహకులు



మధిర,నవంబర్1ప్రభాతవార్త

మధిర రామభక్తసీతయ్యకళాపరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే బాలోత్సవ్ కార్యక్రమాన్ని ఈనెల 13,14తేదీలలో జరుపనున్నట్లు కళాపరిషత్ అధ్యక్షుడు పుతుంబాకశ్రీకృష్ణప్రసాద్,కార్యదర్శి బాబ్జీలు తెలిపారు. ఈమేరకు వివరాలతో కూడిన బ్రోచర్‌ను వారు బుధవారం విడుదల చేసారు. పట్టణంలోని బంజారాకాలనీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమండపంలో 13న శాస్త్రీయనృత్యాలు, జానపదనృత్యాలు,14న నీతిపద్యాలు, నీసత్తాచాటుకో, ఏకపాత్రాభినయాలు, విచిత్రవేషాలు ఉంటాయని తెలిపారు. ఎంట్రీఫా రాలు ఈనెల 8లోగా మధిరలోని ఇం.నెం.1329 బంజారాకాలనీ,మధిర అనే చిరునామాకు పంపాలని కోరారు. సెల్.9440675787లను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో కళ్యాణపుప్పల్లారావు, నాగిరెడ్డి,గుండేలముత్తయ్య,నర్సింహారావు లతో పాటు పలువురున్నారు.

## అమరుల కుటుంబాలకు న్యాయం చేయాలి

మరిపెడ, నవంబర్1, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమంలో అమరులైన 1200మంది కుటుంబాలకు తగు న్యాయం చేయాలని ఉద్యమకారుడు కోట రత్నాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బుర్హాన్‌పురం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అమరుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశంకల్పించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ.25 వేల పెన్షన్ ఇస్తూ 250గజాల ఇంటిస్థలాన్ని కేటాయించాలన్నారు. ఉచిత హెల్త్‌కార్డులు అందించి ఉచిత విద్య అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.కె మౌలానా, బోడ రవి, సోమన్న, పర్వనాయక్, వెంకన్న, హనుమ, రమేష్, ప్రశాంత్, వీరన్న, లక్ష్మణ్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

# బెల్లం వేణు, ఎంపిపి ఉమ మానసికంగా వేధించారు

*-రెండేళ్లుగా అవమానిస్తున్నా పార్టీలో నిబద్ధతగా కొనసాగాను-అవమానాలు అధికం అవడంతోనే రాజీనామా*
*-త్వరలో పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక -విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ రూరల్ మండల ఉపాధ్యక్షుడు వెంపటి రవి*



**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త**

రెండేళ్లుగా బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, అతని సతీమణి ఎంపిపి ఉమా తనను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తుండంతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వెంపటి రవి పేర్కొన్నాడు. తనతో పాటు ఎస్‌సి సెల్ మండల ఉపాధ్యక్షుడు వడ్లకుండ భుజంగరావు, పార్టీ శ్రేణులు ఉన్నారన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్‌రోడ్డులోని తన నివాసంలో అనుచరులతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ భార్యభర్తలు ఇద్దరూ కలిసి వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి విన్నవించిన నాటి నుంచి వేధింపులు మొదలయ్యాయన్నారు. పార్టీకి జరుగుతున్న నష్టంపై నిజాన్ని నిబ్బరంగా తెలిపినందుకు కక్షగట్టి ప్రతి విషయంలో చిన్నచూపు చూసే వారిని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి తాను ఎటువంటి అన్యాయం చేయలేదని, అలా అని పార్టీ కూడా తనకు నష్టం చేయలేదన్నారు. బలమైన ప్రతిపక్ష పార్టీకి ఎదురొడ్డి నిలిచి ఐదేళ్లుగా పార్టీ జెండా చేతబట్టుకుని ప్రజలకు అనేక సేవలు చేశానన్నారు. ఈ క్రమంలో మండలాధ్యక్షుడు చెప్పిన తప్పుడు పనులు ఖండించడంతో వారికి నచ్చలేదన్నారు. బిఆర్ఎస్‌లోని ఓ యువకుడికి ఆరోగ్యం బాగాలేకుంటే తాను కొంత డబ్బులు వేరే వద్ద నుంచి అప్పు తీసుకొచ్చి మరి ఇచ్చాన్నారు. అలాంటి తనపై ఆ యువకుడితో బెల్లం వేణు తప్పుడు రీతిలో ఎస్‌సి, ఎస్‌టి కేసును సైతం పెట్టించాడని ఆరోపించారు. ఏదులాపురం గ్రామంలో తాను నిర్మించిన శ్మశాన వాటికను కూడా తన అనుచరులతో కూలగొట్టించి తనకు రెండు లక్షల నష్టాన్ని కలిగించాడన్నారు. ఇది తన ఒక్కడి సమస్య కాదని, ప్రతి గ్రామంలో రెండు గ్రూపులను తన స్వలాభం, ఆర్థిక లాభం కోసం పెంచి పోషించి బిఆర్ఎస్ పార్టీకి తీరని నష్టం చేస్తున్నాడన్నారు. ఈ భీత్కారాలు, వేధింపులు తాళలేక బాధాతప్త హృదయంతో తాను పార్టీ మారుతున్నట్లు తెలిపారు. తనను బెదిరించే వ్యాఖ్యలను సైతం చేసినట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. త్వరలోనే పొంగులేటి శ్రీనన్న సమక్షంలో 50 నుంచి 100 కటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ సత్తా ఏంటో ఓట్ల రూపంలో చూపించబోతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ క్రాస్‌రోడ్డు కాంగ్రెస్ ఇన్‌ఛార్జి భూక్యా సురేష్ నాయక్, వెంపటి వెంకన్న, ప్రతిమాచారి, వెంపటి కోటయ్య, మాతంగి వినోద్, సురేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శేషరెడ్డి, షేక్ హుస్సెన్, పొన్నం రాము, పొన్నం సాయి, మురళీ, రాము, గోపి, రెడ్డి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయ దీపిక ప్రచారం



**నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:**

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి గెలుపు కోసం కందాళ ఉపేందరరెడ్డి కుమార్తె కందాళ దీపిక బుధవారం నేలకొండపల్లి గ్రామం నందు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె ఓటర్లను అభ్యర్థించారు. వృద్ధులను, వికలాంగులను, మహిళలను ఆమె కల్సి ఆప్యాయంగా పలకరిస్తూ ఎన్నికల ప్రచారం సాగించారు. గ్రామాలలో అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి చేసిన కృషిని ఆమె వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని ఆమె చెప్పారు. మరొక సారి కందాళ ఉపేందరరెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని తద్వారా ఇంతకంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తారని ఆమె చెప్పారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత,నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, స్థానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, కాటూరి ప్రసాదు, సామాల కోటేశ్వరరావు, పగిడికత్తుల రాంబాబు, వెంకన్న, లింగం యలమంద తదితరులు పాల్గొన్నారు.

## బట్టుకు పడి లేచిన కెరటం గ్రంథం బహుకరణ

**కామేపల్లి,నవంబర్ 1, ప్రభాతవార్త :**

కీర్తిశేషులు కవి కళాకారులు డాక్టర్ సి నారాయణ రెడ్డి స్థాపించిన కవులు కళాకారుల తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాచ్య కళాశాల అధ్యక్షులు శివారెడ్డి అధ్యక్షతన పరాషత్ విశ్వవిద్యాలయం ఓయూ కాలేజీలో నిర్వహించిన కవి సమ్మేళనం లో ఆంగ్ల హిందీ మరాఠీ ఒరియా కన్నడ మలయాళం తమిళ భాషలో ముప్పై ఆరు గ్రంథాలు ప్రచురించి వెండి మేఘం నవల ఉస్మానియా పాలమూరు మహాత్మా గాంధీ తెలంగాణ విశ్వవిద్యాలయంలో యం ఏ విద్యార్థులకు పాఠ్య పుస్తకంగా చేర్చబడింది. వీరి రచనల మీద వివిధ విశ్వవిద్యాలయాలలో ఇప్పటివరకు పదిమంది విద్యార్థులు పరిశోధనలు చేసి యం ఫిల్ పి హెచ్ డి పట్టాలు పొందారు. అలాంటి అవర మేధావి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సలీం ముఖ్యఅతిథిగా హాజరై కవులను కళాకారులను ఉద్దేశించి తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. తాను రచించిన మూప్పై ఆరు గ్రంథాలలో ఒకటి పడిలేచే కెరటం ఆ గ్రంథాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి కవి గాయకులు కామేపల్లి మండలం గరేగేపల్లి వాసి భట్టు నాగేశ్వరరావు బిఎ ఎల్ కి పుస్తకాని బహుకరించి తన స్ఫూర్తిని తీసుకొని సమాజంలో అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోయే విధంగా కవిత్వాల పట్ల సాహిత్యాల పట్ల రాజకీయ అవగాహనాల పట్ల ఆసక్తి కరాలను చూపించుకుంటూ తనను స్ఫూర్తి తీసుకొని బాహ్య ప్రపంచంలో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించుకునే దిశగా ముందుకు సాగాలని భట్టు నాగేశ్వరరావు కి తాను రచించిన గ్రంథాన్ని అందజేయడం తాను పడిన కష్టాలను తాను అనుభవించిన చేదు అనుభవాలను వడిదుడుకులను ఏల ఎదుర్కొని ముందుకు సాగాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆచార్య ప్రొఫెసర్ కాశీరం, ఉపన్యాసం ప్రతి ఒక్కరి హృదయాలను తాకేటట్టుగా తాము ఏ విధంగా తెలుగు రాష్ట్రాల ప్రజా జీవితాలను గెలుచేకొని ఆ స్టేజి మీద నిలబడి ఒక ఆదర్శవంతులు అయ్యారో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా ఉపన్యశించి అందరి ప్రేమానురాగాలను పొందారు. అదేవిధంగా సార్వసిక పరిషత్ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య కూడా పాల్గొని భావితరాలకు మంచి మార్గదర్శకాన్ని చూపించే ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## కూశయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

**నేలకొండపల్లి, ప్రభాతవార్త:**



సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి నెల్లూరి కూశయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్ పిలుపు నిచ్చారు. బుధవారం మండ్రాజుపల్లి గ్రామం నందు సిపిఎం నాయకుడు స్వర్గీయ నెల్లూరి కూశయ్య 29వ వర్ధంతి వేడుకలు గ్రామ సిపిఎంశాఖ ఆధ్వర్యంలో ఘన ంగా నిర్వహించారు. తొలుత నెల్లూరి కూశయ్య స్థూపం వద్ద గల చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో బండి రమేష్ మాట్లాడుతూ నెల్లూరి కూశయ్య సిపిఎం పార్టీ పట్ల విశ్వాసం, అంకితభావంతో పని చేసారని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కూశయ్య ఎనలేని సేవలు చేసారని ఆయన కొనియాడారు. పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం మండల నాయకులు రచ్చా నర్సింహారావు, కట్టెకోల వెంకన్న, పెద్దిరాజు నరసయ్య, నెల్లూరి కూశయ్య కుమారుడు వెంకటేశ్వర్లు, దండా రాధాకృష్ణ, గోవిందరావు, వెంకన్న, వెంకటనర్సయ్య, రవి, వెంకటయ్య, రమేష్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయల

**నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:**



నాచేపల్లి గ్రామంకు చెందిన యాతాకుల వెంకటమ్మ బుధవారం మృతి చెందింది. ఈ సమాచారం తెల్సిన వెంటనే టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు మృతురాలు వెంకటమ్మ భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అ బోదులబండ గ్రామంకు చెందిన మీసా కోటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమంను పురస్కరించుకుని మృతుడు కోటేశ్వరరావు చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రెస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, మీసా ముత్తయ్య, కట్టెకోల నాగార్జున పాల్గొన్నారు.

## పొంగులేటి మాధురి ఎన్నికల ప్రచారం

**నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:**



పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి పొంగులేటి మాధురి బుధవారం ముజ్జుగూడెం లో గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి ఆమె వెళ్లి కాంగ్రెస్ మ్యానిఫెస్టో లోని ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు. మాధురి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వస్తేనే రైతులు, కూలీలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతాయని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరికి శీనన్నగా ప్రజల మనసులను గెల్చుకున్న మీ పొంగులేటి శీనన్నను నిండు మనస్సుతో ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, కొడాలి గోవిందరావు, మైసా శంకర్, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, చిలకల సీతారావమ్మ, కడియాల నరేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, వడ్డే జగన్, ఉన్నం వెంకటేశ్వర్లు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి**

**వి.పి. గౌతమ్**



**ఖమ్మం,నవంబర్ 1, ప్రభాతవార్త :**
సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో చేపట్టే నామినేషన్ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో నామినేషన్ దాఖలు ప్రక్రియ పై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు నామినేషన్ ప్రక్రియపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ స్వీకరించే రోజు నుండి ప్రక్రియ ముగిసే రోజు వరకు ఉదయంద 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ దాఖలు సమయమన్నారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయాలన్నారు నామినేషన్ దాఖలు సమయంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ లో ఎలాంటి బ్లాంక్ లేకుండా చూసుకోవాల న్నారు. చెక్ లిస్ట్ ప్రకారం నామినేషన్ ఫారం అభ్యర్థులు సమర్పించేలా చూడాలన్నారు. నామినేషన్ల స్క్రూటినీ రిటర్నింగ్ అధికారి మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, జి గణేష్, అశోక్ చక్రవర్తి, రాజేశ్వరి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, సిపిఓ ఏ శ్రీనివాస్, డిసిఓ విజయ కుమారి, కలెక్టరేట్ ఏవో అరుణ, సహాయ రిటర్నింగ్ అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రిలో అయోధ్య రామయ్య పాదుకలకు ప్రత్యేక పూజలు

**-ఘనంగా పాదయాత్ర ప్రారంభం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
అయోధ్య రామయ్యకు పాదుకా సేవ చేసేందుకు తయారు చేయించిన వెండి పాదులకు భద్రాద్రి శ్రీసీతారాముల వారి ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ వాసి, అయోధ్య భాగ్యనగర్ సీతారామ ఫౌండేషన్ చల్లా శ్రీనివాస శాస్త్రి రూ.91 లక్షల విలువ గల 16 కేజీల బంగారు పూత పూసిన ఈ వెండి పాదుకలకు విశాఖ శ్రీసౌభాగ్య భువనేశ్వరీ పీఠాధిపతి శ్రీరామానంద భారతీస్వామి ఆధ్వర్యంలో భద్రాద్రి ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. భద్రాచలం నుండి అయోధ్య వరకు చల్లా శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర నాసిక్, త్రయంబకేశ్వరం, చిత్రకూట్, ప్రయాగ మీదుగా 75 రోజుల పాటు సుమారు 2వేల కిలోమీటర్లు పాదయాత్ర జరగనుందని జనవరి 15వ తేదీన అయోధ్య చేరుకుని 22న అయోధ్య ఆలయంలో ప్రాణ ప్రతిష్ట జరగనుందని వెల్లడించారు. రామనామమే జగత్తుకు మోక్షదాయమని, అయోధ్య రామయ్యకు పాదుకా సేవ చేయడం శ్రీనివాసశాస్త్రి పూర్వజన్మ సుకృతమని, ఈ దైవ కార్యక్రమం విజయవంతం కావాలని శ్రీరామానంద భారతీ స్వామి అభిలాషించారు. తన జీవితాన్ని అయోధ్య రామయ్యకు అంకితమిచ్చానని, గతంలో అయోధ్య రామయ్యకు వెండి ఇటుకలు సమర్పించానని, ఇప్పుడు పాదుకలు సమర్పించే సేవ దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని శ్రీనివాస శాస్త్రి అన్నారు. వెదురుపాక నుండి యాత్రగా వచ్చిన అయోధ్య పాదుకా సేవకులకు టీటీడీ ఎస్వీబీసీ అడ్వైజర్ అడపా దుర్గ ఘనంగా స్వాగతం పలికి పాదుకలను శిరస్సున ధరించి భక్తులతో కలిసి పూజలు నిర్వహించి పాదుకా సేవా చేశారు.

## శ్రీవరసిద్ధి వినాయకస్వామికి విశేష పూజలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీ నగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీవరసిద్ధి వినాయకస్వామికి బుధ వారం సంకష్టహర చతుర్థి సందర్భంగా విశేష అభిషేకములు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రాజ గోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకము, గరికెతో అష్టోత్తర శతనామార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అభిషేకములు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం పట్ల బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు కృష్ణ చైతన్య హర్షం

**ప్రజా ఆశీర్వాద సభ విజయవంతంతో సండ్ర వెంకట వీరయ్య గెలుపు ఖాయం**



**ఖమ్మం, ప్రభాతవార్త**
సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను పెద్దఎత్తున విజయవంతం చేసిన సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు ఖమ్మం జిల్లా యువజన నాయకుడు చింతనిప్పు కృష్ణ చైతన్య కృతజ్ఞాభివందనం తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ప్రధాతగా ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించిన సండ్ర వెంకట వీరయ్యను నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదించిన తీరుతో మరోసారి సత్తుపల్లి శాసనసభ్యుడిగా సండ్ర వెంకట వీరయ్య విజయం ఖాయమనే సంకేతం స్పష్టంగా తెలిపోయిందని వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## 30 రోజులు కష్టపడండి, 30 ఏళ్లు గుర్తుండేలా అభివృద్ధి చూపిస్తా

**-మీ ఆశీర్వాదమే నాకు అండ**

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
30 రోజులు కష్టపడండి 30 ఏళ్లు గుర్తుండేలా అభివృద్ధి చేసి చూపిస్తా అని రాష్ట్ర ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. లక్ష్మీపురం గ్రామంలో జెడ్పిటీసీ కామిరెడ్డి శ్రీలత క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలలో అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటానని తెలియజేశారు. ఎన్నికలలో బీఆర్ఎస్‌ను ప్రజాస్వామ్య యుతంగా కొన్ని పార్టీలు దమ్ము లేకనే హత్య రాజకీయాలకు తెరలేపిందని ఆయన అన్నారు. దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కత్తితో పొడిచి హత్యాయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తెల్చుకోవాలని, హత్య రాజకీయాలు చేసి గెలవాలనుకోవడం చేతగానితనానికి నిదర్శనమని ఆయన అనారు. హత్య రాజకీయాలు మానుకోవాలని ఆయన అన్నారు.

# బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయండి

**-కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి**

**-కర్ణాటక ఎమ్మెల్సీ సతీష్**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుంజా ధర్మారావు గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బీజేపీకు చెందిన కర్ణాటక బల్లారి ఎమ్మెల్సీ సతీష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారతీయ జనతాపార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం దుమ్ముగూడెం మండలంలోని నడికుడెం గ్రామం వద్ద తెల్లం శేఖర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్రం బల్లారికు చెందిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సతీష్ హాజరయ్యారు. భద్రాచలం నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలను ఎన్నికల్లో సన్నద్ధం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వివరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో కార్యకర్తలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మారావు, నియోజకవర్గ కన్వీనర్ గోలకోటి త్రినాధరావు, కో.కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాసరావు, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శులు వసంతరావు, త్రినాధరెడ్డి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు తెల్లం చలపతి,
జిల్లా కార్యదర్శి కణితి లక్ష్మి, నాగబాబు, మండల ఉపాధ్యక్షుడు అపకా శ్రీనివాస్, పూనెం ఏడుకొండలు, మండల సోషల్ మీడియా కన్వీనర్ కాక రాంబాబు, పలువురు బోలింగ్ బూత్ అధ్యక్షుడు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.